నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
శనివారం | జనవరి 13, 2024 | www.navatelangana.com

జాతీయ స్థాయి క్రీడాకారిణికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-శాయంపేట

మహబూబ్‌నగర్ జిల్లాలో స్కూల్ గేమ్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జనవరి 1 నుండి 3 వరకు రాష్ట్రస్థాయి అండర్-17 విభాగంలో బాలబాలికల హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ 2023-24 నిర్వహించబడినవి. మండలంలోని నేరేడుపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న సయ్యద్ సమీనా అద్భుతమైన ఆటను ప్రదర్శించి మధ్య ప్రదేశ్ రాష్ట్రంలో సుజియాబాద్ పట్టణంలో 16 నుండి 20 వరకు నిర్వహించనున్న జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక అయ్యింది. మాజీ ఎంపీపీ, ప్రస్తుత ఎంపీటీసీ బాసని చంద్రప్రకాష్ సమీనాను అభినందించి, ఆమెకు ప్రయాణ ఖర్చుల కింద రూ.3వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిఈటి జట్టి రాజేశ్వర్ పాల్గొన్నారు.

కిలీమంజారో పర్వతాన్ని అధిరోహించిన యువకుడు



నవతెలంగాణ-చెన్నారావుపేట

ఆఫ్రికా ఖండంలోని అత్యంత ఎత్తయిన పర్వతాన్ని అధిరోహించి ఔరా అనిపించాడు చెన్నారావుపేట మండలానికి చెందిన యువకుడు.ఆట విడుపుగా రాక్ క్లయింబింగ్ నేర్చుకుని టాంజానియా దేశంలోని కిలీమంజారో పర్వతాన్ని అధిరోహించి శభాష్ అనిపించుకున్నారు. చెన్నారావుపేట మండలం పాత ముగ్దుంపురం గ్రామానికి చెందిన ఇళ్ల సతీశ్ ఆఫ్రికాలోని ఓ కంపెనీలో జియాలజిస్ట్ గా ఉద్యోగం చేస్తున్నారు. గత సంవత్సరం 5364 మీటర్ల ఎత్తులో గల మౌంట్ ఎవరెస్టు బేస్ క్యాంపు అధిరోహించాడు. ఈ సంవత్సరం జనవరి 8న కిలీమంజారో పర్వతం మీదికి ఎక్కడం ప్రారంభించిన సతీష్ నాలుగు రోజులు శ్రమించి 5895 మీటర్ల (19341 అడుగులు) ఎత్తున్న పర్వతంపైకి చేరుకున్నాడు. సాహసాలు అంటే ఇష్టపడే సతీష్ గతంలో బంగి జంప్, ప్రయాణిస్తున్న విమానం నుండి ప్యారాచ్యుట్ తో జంప్ చేయడం వంటివి చేశారని తెలిపారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నియంత్రించాలి

- మంత్రి కొండా సురేఖ



నవతెలంగాణ-వరంగల్

భవిష్యత్ తరాలకు నివాస యోగ్యమైన పరిసరాల ను అందించటం మన అందరి బాధ్యత అని అటవీ పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పచ్చదనం పెంపుకు ఎంతగా ప్రాధాన్యతను ఇస్తున్నామో, నిత్య జీవితంలో ప్లాస్టిక్ వాడ కాన్ని కూడా వీలైనంతగా తగ్గించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల అనేక అనర్థాలు ఉన్నాయని, అవగాహన లేకుండా విపరీతంగా వాడుతున్న ప్లాస్టిక్ వ్యర్థాలను మన పరి సరాలు, గాలి, నీరు కలుషితం అవుతున్నాయని మంత్రిఅన్నారు. ప్రభుత్వ ప్రయత్నాలకు తోడు, ప్రజలంద రూ ప్లాస్టిక్ వినియోగం తగ్గింపును విధిగా చేపట్టా లని పిలుపునిచ్చారు. తన సెక్రటేరియట్ కార్యాల యంతో పాటు, నివాసంలోనూ వీలైనం తగా సింగల్ యూజ్ ప్లాస్టిక్‌ను నియంత్రించేందుకు నిర్ణయించామన్నారు. ప్లాస్టిక్ బాటిల్స్ బదులుగా గ్లాస్ బాటిల్స్ లేదంటే స్టీల్ వస్తువుల వాడకాన్ని పెంచాలని సూచించారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలి

- అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే



నవతెలంగాణ-వర్ధన్నపేట

నియోజకవర్గంలో సమస్యా త్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే అన్నారు. త్వరలో జరగనున్న పార్ల మెంట్ ఎలక్షన్‌లో భాగంగా శుక్రవారం వర్ధన్నపేట తహసిల్దార్ కార్యాలయంలో పోలీస్ రెవెన్యూ అధికారులతో కలిసి సెక్టార్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదన కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ సెక్టోరియల్ అధికారులు పార్లమెంట్ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల సిద్ధం చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో కావలసిన వసతులు సమకూర్చాలని సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి నివేదికలు తయారుచేసి పై అధికారులకు సమర్పించాలని కోరారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో సమస్యలను పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గుర్తించాలన్నారు. పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకొని పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన చర్యలను చేపట్టాలన్నారు. పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సిద్ధపడాలన్నారు. ఈ సమావేశంలో వర్ధన్నపేట తాహసిల్దార్ విజయ సాగర్, మామ్నూర్ ఏసిపి సతీష్ బాబు, వర్ధన్నపేట సీఐ శ్రీనివాస్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదాతలుగా నిలవాలి

- ఎంపీపీ కందగట్ల కళావతినరహరి



నవతెలంగాణ-సంగెం

రక్తదానం చేసిన వారు మరో ప్రాణానికి ప్రాణం పోసిన ప్రాణదాతలుగా నిలుస్తారని ఎంపీపీ కందగట్ల కళావతి అన్నారు. మండలంలోని కుంటపల్లి గ్రామంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా శుక్రవారం ఆర్కే ఫౌండేషన్ ద్వారా బ్లడ్‌డొనేషన్ క్యాంప్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రక్తదానం ప్రాణాలను నిలబెడుతుందని, రక్తదానం అన్ని దానాల్లో కెల్ల విలువైనదన్నారు. రక్తదాన శిబిరం నిర్వహించడం గొప్ప కార్యక్రమన్నారు. రక్తదానం చేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కావటి వెంకటయ్య, యార బాలకృష్ణ, చిర్ర రాజ్‌కుమార్, పెండ్లి పురుషోత్తంరెడ్డి, బొమ్మల శంకర్, సుమన్, పోడేటి ప్రశాంత్, చిర్ర సాంబరాజు, ప్రేమ్ కుమార్, శేషు కుమార్, వెంకన్ననాయక్, ప్రకాష్, మొగిలి, మంద శ్రావణ్ పాల్గొన్నారు.

సొసైటీ చైర్మన్ కుటుంబానికి చల్లా పరామర్శ



నవతెలంగాణ-సంగెం

తిమ్మాపూర్ గ్రామానికి చెందిన, బి ఆర్ ఎస్ నాయకులు, సంగెం సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి తండ్రి వేల్పుల చేరాలు గురువారం ప్రమాదవశాత్తు మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న పరకాల మాజీ శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి శుక్రవారం మృతుడు చేరాలు పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఓదార్చారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మగడ్డ వెంకన్న, పసునూరి సారంగపాణి, బుక్క మల్లయ్య, గన్ను సంప త్, దుర్గారావు, కిషోర్, గోవర్ధన్, పురుషోత్తం, రమేష్ బాబు, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గీసుగొండ : వరంగల్ మహానగర పరిధిలోని 15వ డివిజన్ గొర్రెకుంట గ్రామం బీఆర్ఎస్ అధ్యక్షులు పాలకుర్తి వేణు గత సంవత్సరం అనారోగ్యంతో మృతి చెందగా ప్రథమ వర్ధంతి సందర్భంగా వేణు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి స్థానిక కార్పొరేటర్లు, డివిజన్ బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

వర్ధన్నపేట మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం

- పదవి కోసం బీఆర్ఎస్‌లో మ్యూజికల్ చైర్స్
- చైర్‌పర్సన్ పదవికి పోటాపోటీ
- రూ.24 లక్షలు పంపిణీ...?
- క్యాంపుకు తరలిన కౌన్సిలర్లు
- పోటీలో ఇద్దరు.. ఆరూరి ఆదేశాలు బేఖాతర్...



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాస తీర్మాణానికి నోటీసు ఇచ్చిన బీఆర్ఎస్ కౌన్సిలర్‌లలో ఆ పదవిని దక్కించుకోవడం కోసం మ్యూజికల్ చైర్స్ ఆట ప్రారంభమైంది. మున్సిపాలిటీలో మెజారిటీ సభ్యులు కలిగిన బీఆర్ఎస్ కౌన్సిలర్‌లలో అంతర్గత కుమ్ములాటలు అవిశ్వాసానికి దారితీసింది. ఈ విషయంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ బీఆర్ఎస్ కౌన్సిలర్‌లతో పలు దఫాలు చర్చ జరిపినా ఫలితం లేకుండా పోయింది. చైర్‌పర్సన్ పదవిని ఆశిస్తున్న బీఆర్ఎస్ 5వ వార్డు కౌన్సిలర్ బానోతు అనిత ఇప్పటికే రూ.16 లక్షలు వెచ్చించగా 7వ వార్డు కౌన్సిలర్ పాలకుర్తి సుజాతసారంగపాణి కౌన్సిలర్‌కు రూ.2.50 లక్షలు ఇచ్చి హైదరాబాద్‌లో క్యాంపుకు తరలించినట్లు సమాచారం. ఈ విషయంలో బీఆర్ఎస్ కౌన్సిలర్‌లు కాంగ్రెస్ పార్టీని సంప్రదించినా విముఖత వ్యక్తం చేసినట్లు తెలిసింది. వర్ధన్నపేట మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ఆంగోతు అరుణఅవిశ్వాస తీర్మాణానికి 9 మంది కౌన్సిలర్‌లు నోటీసు ఇచ్చిన నేపథ్యంలో ఈ పదవిని దక్కించుకోవడానికి 5వ వార్డు కౌన్సిరల్ బానోతు అనిత ముందుగా సన్నద్ధమై కౌన్సిలర్‌లతో ఒక ఒప్పందం కుదుర్చుకున్నారు. తీరా నోటీసు ఇచ్చిన అనంతరం చైర్‌పర్సన్ పదవిని ఆశిస్తూ బీఆర్ఎస్‌కు చెందిన మాజీ జెడ్పీటీసీ పాలకుర్తి సారంగపాణి తన సతీమణి సుజాతను రంగంలోకి దింపారు. ఈ క్రమంలో ఒక్కో కౌన్సిలర్‌కు రూ.2.50లక్షలు ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇందుకు అంగీకరించిన 8 మంది కౌన్సిలర్‌లను శుక్రవారంనాడే హైదరాబాద్‌కు క్యాంపుకు తరలించారు.

క్యాంపుకు తరలిన కౌన్సిలర్‌లు ....

వర్ధన్నపేట మున్సిపాలిటీలో ప్రస్తుత చైర్‌పర్సన్‌పై అసంతృప్తితో ఉన్న బీఆర్ఎస్ కౌన్సిలర్‌లను బీఆర్ఎస్ మాజీ జెడ్పీటీసీ సారంగపాణి, 12వ వార్డు కౌన్సిలర్ సుజాతరఘు కూడగట్టారు. మద్దతు కూడగట్టడంలో భాగంగా 5వ వార్డు కౌన్సిలర్ బానోతు అనితకు ఆఫర్ ఇచ్చారు. దీంతో బానోతు అనిత తను చైర్‌పర్సన్ కావడానికి ఏర్పాట్లు చేసుకొని కౌన్సిలర్‌లకు రూ.16 లక్షల మేరకు ముట్టజెప్పడానికి ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా శుక్రవారం 9 మంది కౌన్సిలర్‌లు చైర్‌పర్సన్‌పై అవిశ్వాస తీర్మాణానికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు నోటీసు ఇచ్చారు.

ఈ నేపథ్యంలో ముందే పక్కా స్కెచ్‌తో ఉన్న సారంగపాణి బానోతు అనిత కంటే ఎక్కువ మొత్తం చెల్లించడానికి కౌన్సిలర్‌లతో ఒప్పందం కుదర్చుకొని హుటాహుటిన హైదరాబాద్‌లో క్యాంపుకు తరలించారు.

ఆరూరి ఆదేశాలు బేఖాతర్...

వర్ధన్నపేట చైర్‌పర్సన్‌పై అవిశ్వాస తీర్మాణానికి నోటీసు ఇవ్వడానికి కౌన్సిలర్‌లు సమాయాత్తమవుతున్న విషయం తెలుసుకొని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే వరంగల్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేష్ పలు దఫాలుగా కౌన్సిలర్‌లతో చర్చలు జరిపారు.

ఒక్క ఏడాదిలోపు ఎన్నికలున్న తరుణంలో అవిశ్వాసం అవసరం లేదని ఇది పార్టీ ప్రతిష్టతకు భంగకరంగా మారుతుం దని ఆరూరి సూచించగా శాంతించారు. వెనక్కి తగ్గినట్టే తగ్గి మళ్లీ కౌన్సిలర్‌లను కూడగట్టి నోటీసు ఇచ్చారు. దీంతో ఆరూరి ఈ వ్యవహారాన్ని వదిలేసినట్టు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతుంది.

కాంగ్రెస్ విముఖత...

వర్ధన్నపేట మున్సిపాలిటీలో 12 మంది కౌన్సిలర్‌లకు గాను ఇద్దరు కాంగ్రెస్, ఒకరు బీజేపీ కాగా మిగిలిన 9 మంది కౌన్సిలర్‌లు బీఆర్ఎస్‌కు చెందినవారు కావడం గమనార్హం. ఈ క్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్‌లు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజును కాంగ్రెస్ మద్దతు కోసం సంప్రదించగా ఆయన విముఖత వ్యక్తం చేసినట్లు తెలిసింది. కాంగ్రెస్‌కు బలం లేకపోవడం.

చివరి ఏడాదిలో అవిశ్వాసంతో పదవి తీసుకున్న ప్రయోజనం లేకపోవడాన్ని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ వెనకంజ వేసినట్లు సమాచారం. ఏదేమైనా వర్ధన్నపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పదవిని దక్కించుకోవడానికి బీఆర్ఎస్‌లోనే ముసలం ప్రారంభంకావడం, ఇందుకు రూ.24 లక్షలు వెచ్చించడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

భారతదేశంలో పండుగలదే ప్రముఖ పాత్ర

- గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ షేక్‌రిజ్వాన్‌బాషా



నవతెలంగాణ-వరంగల్

భారత దేశంలో పండుగలదే ప్రముఖ పాత్ర అని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా పేర్కొ న్నారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో ఆర్పీలు, టీఎల్ఎఫ్‌లకు బల్దియా సౌజన్యం తో మెప్మా ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలను కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అనగానే ముందుగా గుర్తుకు వచ్చేవి రంగవల్లులని సంక్రాంతి, భోగి, కనుమ పండుగలను ప్రతి ఒక్కరూ ఆనందోత్సవాలతో జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. ముగ్గుల పోటీల నిర్వహణ నేపథ్యంలో ముగ్గురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసి వారి ఆధ్వర్యంలో విజేతలను ఎంపిక చేసి వారికి బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నేడు 13 (శనివారం) హన్మకొండ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో బల్దియా సౌజన్యం తో ఆర్ట్స్, సైన్స్ కళాశాల లో ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కైట్‌ఫెస్టివల్స్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల వారు పెద్దఎత్తున పాల్గొనాలని, కార్య క్రమంలో భాగం గా ఫుడ్ స్టాల్‌లు ఏర్పాటు చేయడం జరుగుతుం దని తెలిపారు.

అనంతరం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అభయహస్తం 6 గ్యారంటీల దరఖాస్తులను స్వీకరించడం జరిగిందన్నారు. బల్దియా పరిధిలోని హన్మకొండ జిల్లాకు సంబందించి 96 వేల 428 దరఖాస్తులు, వరంగల్ జిల్లా పరిధి కి సంబందించి 1 లక్ష 13 వేల 776 దరఖాస్తులు, మొత్తం గా 2 లక్షల 10వేల 204 దరఖాస్తుల ఆన్లైన్ లో నమోదు ప్రక్రియ పూర్తి అయిందని, ప్రతివార్డు నుండి 13శాతం దరఖాస్తులను క్వాలిటీచెక్ చేయించడం జరుగు తుందని, వార్డుల వారిగా పూర్తి అయిన డేటా ఎంట్రీనీ రాండమ్‌గా చెక్ చేస్తామని, గతంలో డేటా ఎంట్రీ చేసిన సిబ్బందితో కాకుండా ఇతర సిబ్బంది తో పరిశీలన జరిపిస్తున్నామన్నారు.

ప్రతి వార్డుకు వార్డు ఆఫీసర్ వారి పైన సూపర్ విజన్ కోసం సూపర్వైజర్‌లను వారి పైన పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని ఈ సందర్భంగా కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, హెచ్ఓ రమేష్, డిప్యూటీ కమిషనర్ కష్ణ రెడ్డి,సెక్రెటరీ విజయలక్ష్మిజేఏఓ సరిత, టీపీఆర్ఓ రాజేష్‌కుమార్, టీఎంసీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల కోసం ఎంజీఎంలో ప్రత్యేక ఓపి

నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో వికలాంగుల కోసం ప్రత్యేక ఓపి విభాగాన్ని శుక్రవారం ప్రారంభించారు. వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశాల మేరకు వయోవద్ధుల ఓపి పక్కన దివ్యాంగుల కోసం ప్రత్యేక ఓపి విభాగాన్ని వరంగల్ ఎంజీఎం సూపరింటెంట్ వి చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆరోగ్య సమస్యలతో ఎంజీఎం కు వచ్చే దివ్యాంగులు ఇబ్బందులు పడకుండా చూడడంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దివ్యాంగుల కోసం ప్రత్యేక ఓపి విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఆరోగ్య సమస్యలతో వచ్చే దివ్యాంగులు నేరుగా దివ్యాంగుల ఒపికి వచ్చి వారి ఆరోగ్య సమస్యలపై వైద్యులను సంప్రదించి చికిత్స పొందవచ్చని అవకాశాన్ని దివ్యాంగులు వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో క్యాజువాలిటీ ఆర్ఎంఓ అంబి శ్రీనివాస్, ఆర్ఎంఓ డాక్టర్ ప్రసాద్, ఎంజీఎం వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి



నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ భవనంలో నెక్కొండ మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సమావేశం డాక్టర్ అల్లి యాదగిరి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకురాలు పోతు జ్యోతి రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన ప్రజా పాలన కొరకు రూపొందించిన దరఖాస్తులో 22వ కాలంలో తెలంగాణ ఉద్యమకారులను గుర్తించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కతజ్ఞతలు చెప్పారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం మంజూరు చేయాలి. ప్రత్యేక గుర్తింపు కార్డులు రూపొందించాలని, బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, హెల్త్ కార్డులు, స్వయం ఉపాధి నిమిత్తం బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలను అందించాలన్నారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తెలంగాణ ఉద్యమకారులకు అవకాశాలు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు కొణిజేటి బిక్షపతి, డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు, కొత్త సంపత్ రెడ్డి, శాడ అనిత రెడ్డి, సరిత రెడ్డి,ముడుసు కొమ్మాలు, తాళ్లూరు తిరుపతి, బండారి రమేష్, మాదాసు యాకయ్య, కందిక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బిల్‌కేస్‌బానో అత్యాచార దోషులను జైలుకు పంపాలి

- ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎఎస్.ఆశాలత



నవతెలంగాణ-మట్టెవాడ

బిల్‌కేస్‌బానో అత్యాచార దోషులను వెంటనే జైలుకు పంపాలని ఐద్వారాష్ట్ర ఉపాధ్యక్షులు ఎఎస్. ఆశాలత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం వరంగల్ ఐద్వా జిల్లా వర్క్‌షాపు ఏసిరెడ్డి నగర్ ఆఫీసులో ఎండి.షమీం అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌కు ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు కెఎస్.ఆశాలత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్రంలో 2002లో శివసేన భజరంగదల్ బిజెపి మూకలు గుజరాత్ అల్లర్లలో నరమేధం సృష్టించారనీ, త్రిశూలాలు పట్టుకొని బెదిరిస్తూ ముస్లిం మహిళలను కుటుంబాలపై దాడికి పాల్పడ్డారని అన్నారు. అప్పుడు బిల్ కిస్ బానో కుటుంబంలో ఎనిమిది మందిని హత్య చేసి మూడు నెలల గర్భిణీ అయినా బిల్ కిస్ బానోపై 11 మంది దుండగులు సామూహిక అత్యాచారానికి పాల్ప డ్డ నాటి ఘటనపై సుప్రీంకోర్టు న్యాయ విచారణ జరిపి దోషులను మళ్లీ జైలుకే పంపాలని ఆదేశించిందన్నారు.

అయితే అత్యాచారాణికి పాల్పడ్డ దోషులను బిజెపి ప్రభుత్వం సన్మానిస్తూ వీళ్లలో బ్రాహ్మణులు ఉన్నారు గనుక అత్యాచారానికి పాల్పడలేదంటూ అబద్ధాలు సష్టించి వారిని కలుగులో దాచడం సరైనది కాదన్నారు. భారతదేశానికి దిక్సూచి అయిన ఉన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వెంటనే 11 మంది దోషులను జైలుకే పంపాలని వారికి జీవిత కారాగార శిక్ష విధించాలని డిమాండ్ చేశారు.

బిజెపి ప్రభుత్వం మహిళలను భారతమాతలుగా పూజిస్తూనే మరొకవైపు బిజెపి ఎంపీల్లో ఎక్కువ శాతం మంది అత్యాచార దోషులుగా ఉన్నాగాని వారిని శిక్షించక పోవడం దుర్మార్గం గనుక ప్రధాని మోడీ ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలన్నారు. లేని పక్షం రాబోయే ఎంపీ ఎన్నికల్లో మహిళలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

ఈ ధర్నాలో 5వ జిల్లా కార్యదర్శి నల్లిగంటి రత్నమాల, జిల్లా అధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యులు ఉదయశ్రీ, దీప తాంపెల్లి, అనిత, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని బార్‌షాపులపై చర్యలు తీసుకోవాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దొగ్గెల తిరుపతి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న గ్రేటర్ వరంగల్ నగరంలోని బార్ అండ్ రెస్టారెంట్ షాపులపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. శుక్రవారం హనుమకొండ, రాంనగర్‌లో జరిగిన డివైఎఫ్ఐ జిల్లా సమావేశంలో తిరుపతి మాట్లాడుతూ నగరంలోని బార్‌షాపులు సమయ పాలన పాటించడం లేదని ఉదయం 6 గంటల నుంచి బార్ షాపులు తెరుస్తూ మళ్ళీ ఉదయం వరకు నడిపిస్తున్నారని వాటిని మూసివేయడం లేదని, వారిపై చర్యలు తీసుకోవాలని అనేకసార్లు డీవైఎఫ్ఐ తరపున ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు మాత్రం శూన్యమన్నారు. ఇప్పటివరకు ఒక షాపును తనిఖీ చేయలేదని వాళ్ల మీద చర్యలు తీసుకోవడంలో ఎందుకు వెనకాడుతున్నారని అందులో ఆంతర్యం ఏమిట ని ప్రశ్నించారు. అధికారుల కనుసన్నల్లోనే బార్ షాపుల నిర్వహణ జరుగుతుందని అందుకే బార్ షాపు యజమాన్యాలు రెచ్చిపోతున్నారని ఎక్సైజ్ కార్యాలయాలకు కూత వేటు దూరంలోనే బార్ షాపులు తెల్లార్లు తెరుస్తుంటే ఎందుకు వారి మీద చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా స్పందించి నిబంధనలను పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న బార్ షాపులపై చర్యలు తీసుకోవాలని తిరుపతి డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్, జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, నాయకులు కరుణాకర్ అనిల్, సురేష్, అశోక్, సంతోష్, విక్రమ్‌లు పాల్గొన్నారు.

టీఎన్‌జీఓస్ యూనియన్ బలోపేతం చేయాలి



నవతెలంగాణ-సుబేదారి

టీఎన్జీఓస్ కాజీపేట యూనిట్ నూతన కార్యవర్గం ఎన్నికలు కలెక్టరేట్ లోని టీఎన్జీవో భవన్లో జరిగినవి. కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా పుల్లూరు వేణు గోపాల్, పనికెల రాజేశ్ వ్యవహరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ మాట్లాడుతు నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు కషి చేయాలని,వారికి అందుబాటులో ఉండి వారి ఇబ్బందులను తన దృష్టికి తీసుకు వస్తే వాటి పరిష్కారం కొరకు కషి చేస్తామని అన్నారు. కాజీపేట యూనిట్ లో యూనియన్ ను అన్నీ డిపార్ట్‌మెంట్‌లలో బలోపేతం చేయాలని, మెంబర్షిప్ పెంచాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉద్యోగులందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కాజీపేట యూనిట్ అధ్యక్షునిగా కుమారస్వామి, కార్యదర్శి రవీందర్, కోశాధికారిగా సి హెచ్ మాధవి ఎన్నికైనారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులుగా పుల్లూరు వేణు గోపాల్, కేంద్ర సంఘం నాయకులు శ్యామ్ సుందర్, రాము నాయక్,లక్ష్మి ప్రసాద్, సలీం, రాజమౌళి, సురేష్, రాజేష్ ఖన్నా, రామ్ ప్రసాద్, శ్యామ్, భగవాన్ రెడ్డి, జ్యోతి, మంజుల, వసంత, పద్మజ, రాజ్యలక్ష్మి, ప్రణయ్, పద్మ్వి అశోక్, శ్రీనివాస్, నవీన్, హరినాథ్, రేణుక, రాజ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ పరిరక్షణకు ఉపాధ్యాయ సంఘాలు కృషి చేయాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ అబ్దుల్ హై
- టీఎస్ యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-హన్మకొండ

విద్యారంగ పరిరక్షణ కోసం ఉపాధ్యాయ సంఘాలు కృషి చేయాలని హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ హై అన్నారు. శుక్రవారం డీఈవో కార్యాలయంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర శాఖ రూపొందించిన డైరీ, క్యాలెండర్‌లను డీఈఓ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంఘాలు ఉపాధ్యాయ సమస్యలే కాకుండా విద్యారంగాన్ని పరిరక్షిస్తూ విద్యాలక్ష్యాలు చేరుకునేలా సంఘాలు కృషి చేయాలని సందర్భంగా అన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే సోమశేఖర్ ,హనుమకొండ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ఏం సదాశివరెడ్డి ,పెండెం రాజు, జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్ రాజు, జిల్లా కోశాధికారి డి కిరణ్ కుమార్, జిల్లా కార్యదర్శులు సి ఎస్ ఆర్ మల్లిక్ ,కే మోజెస్, సిహెచ్ లింగారావు , తావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-శాయంపేట

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపీపీ రామ్ శెట్టి లతా లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని గంగిరేణిగూడెం గ్రామంలో శుక్రవారం స్థానిక సర్పంచ్ శానం మంజుల పరమేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని మాట్లాడారు. డాక్టర్ అఖిల్ గ్రామస్తులకు టిబి, షుగర్, బిపి పరీక్షలు నిర్వహించారు. కొత్తగా నమోదైన కేసులను రికార్డులలో నమోదు చేసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై మొబైల్ వ్యాన్ లో డిజిటల్ స్క్రీన్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. బ్యాంకు అధికారులు పథకాలను గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

శివానిలో విద్యార్థులకు వీడ్కోలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ భీమారం చింతగట్టు క్యాంపు సమీపంలోని ఎంటిఆర్ గార్డెన్స్ లో రెండో రోజు శివాని జూనియర్ కళాశాలల ఐఐటీ,నీట్ బ్యాచుల ఫేర్‌వెల్ పార్టీ ఫెస్ట్ కార్యక్రమంను అట్టహాసంగా నిర్వహించినట్లు శివాని జూనియర్ కళాశాలల సెక్రటరీ తాళ్లపల్లి స్వామిగౌడ్ శుక్రవారం మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ తాళ్లపల్లి స్వామిగౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల విజయానికి ఆత్మవిశ్వాసం ఎంతో అవసరమని,అదే విధంగా ఆత్మవిశ్వాసానికి సాధనతో పాటు కఠోర‌శ్రమతో అత్యున్నత శిఖరాలను చేరుకోవచ్చునని తెలిపారు . అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో జబర్దస్త్ టీమ్, కిస్మత్ టీమ్ సినిమా సభ్యులు, శివానీ కళాశాలల డైరెక్టర్లు సురేందర్ రెడ్డి, చంద్రమోహన్ గౌడ్, రాజ్ కుమార్, రమేష్, మురళీదర్, సంతోష్‌రెడ్డి, సురేష్, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద బోధనలు స్ఫూర్తిదాయకం







నవతెలంగాణ-హన్మకొండ

స్వామి వివేకానందుడి బోధనలు ప్రతి వ్యక్తికి స్ఫూర్తిదాయకమవుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. శుక్రవారం స్వామి వివేకానందుని జయంతి వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకోని వరం గల్ పోలీస్ కమిషనర్ కార్యాలయ ప్రాంగణంలోని స్వామి వివేకనంద విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ యువత దేశ నిర్మాణంలో తమ వంతు పాత్రను పోషించాల్సిన అవసరం వుందని. స్వామి వివేకానందుని తెలిపిన పదంలోని ప్రతి అక్షరం మన జీవితంతో అనుబంధం కలిగివుంటుందని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ వేడుకల్లో స్వామి వివేకానందునికి నివాళులు అర్పించినవారిలో క్రైమ్స్ డిసిపి దాసరి మురళీధర్, అదనపు డిసిపిలు రాగ్యానాయక్,సంజీవ్, ఏసిపిలు జితేందర్ రెడ్డి, నాగయ్య, అనంతయ్య, సురేందర్, కిష్టు, విజయ్, ఆర్ఐలు శ్రీధర్, శ్రీనివాస్, చంద్రశేఖర్, ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, గణేష్‌తోపాటు ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వివేకానందుని ఆశయాలను ఆచరించాలి

స్వామి వివేకానంద ప్రపంచానికి చూపించినటువంటి మార్గం ఎంతో ఆదర్శనీయమని మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శుక్రవారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా హనుమకొండలోని బాలసముద్రంలో హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆలోచనలను యువత ఆచరించి ఉన్నత వ్యక్తులుగా తయారు కావాలన్నారు. భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలను పాశ్చాత్య దేశాలకు వివరించినటువంటి మహనీయుడని అన్నారు. ప్రతి ఒక్కరు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని,వివేకానందుని లాగా గొప్ప వ్యక్తులుగా తయారు కావాలని అన్నారు. సమాజానికి సేవ చేయాలని తెలిపారు.

నిత్య చైతన్య స్ఫూర్తిప్రదాత వివేకానంద

మట్టెవాడ : సనాతన భారతీయ ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప తత్వవేత్త, నిత్య చైతన్య స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద అని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. స్వామి వివేకానంద 161వ జయంతి సందర్భంగా శుక్రవారం వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో పాపయ్యపేట చమన్ లోని వివేకానంద భారీ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు.కీర్తిశేషులు రాయబారపు వెంకటేశ్వర్లు స్మారకార్థం ఆయన కుమారులు వినోద్, దయానంద్ వెయ్యి మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించగా కమిషనర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిడబ్ల్యుఎంసి అదనపు కమిషనర్‌అనిసుర్‌రషీద్, మాజీమేయర్ గుండా ప్రకాశరావు, మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ రామా తేజస్విని శిరీష్, వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, ఏనుగుల రాకేష్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు ఏర్పాటు

నవతెలంగాణ-కమలాపూర్

విద్యుత్ కార్యాలయ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు ఏర్పరచినట్లు టీఎస్ఎన్‌పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్ పర్సన్ తిరుమల రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చటం, వోల్టేజి హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు. వాడకానికన్నా హెచ్చు మొత్తంతో గల బిల్లులు, కట్టడం మార్పు సర్వీస్ రద్దు వాటికి సంబంధించి విద్యుత్ వినియోగదారులు వ్రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చునని తెలిపారు.

ఈ ఫిర్యాదులు ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు స్వీకరించబడునని అన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

కనీస వేతనాలు, కార్మిక చట్టాలు అమలు చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండలం పెద్దాపూర్‌లో యాక్ గ్రానైట్ కంపెనీలో పని చేస్తున్న 70 మంది గ్రానైట్ కార్మికులు శుక్రవారం సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, అధ్యక్షులు టి.ఉప్పలయ్య సమక్షంలో సిఐటియూలో చేరారు. ఈ సందర్భంగా పి రవిందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ ఐక్యత పోరాటం నినాదంతో సిఐటియు ఏర్పడిందని దేశవ్యాప్తంగా వేలాది మంది కార్మికుల సమస్యలను పోరాడి సాధించింది అని తెలిపారు. కార్మికుల హక్కుల సాధన కోసం కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. యాక్ గ్రానైట్ కంపెనీ యాజమాన్యం 70 మంది కార్మికులకు గత ఐదు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించడం లేదని ఆయన తెలిపారు. తక్షణమే బకాయి వేతనాలు ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

వేతనాలు అడిగితే కార్మికులకు రావలసిన రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అడుగుతే యాజమాన్యం కంపెనీ పనులను బంద్ చేసిందని ఇది సరైనది కాదని కార్మికులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ అన్ని ఇచ్చి కంపెనీని తెరవాలని ఈ సందర్భంగా రాగుల రమేష్ కంపెనీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

సిఐటియు జిల్లా అధ్యక్షులు టి ఉప్పలయ్య మాట్లాడుతూ యాక్ కంపెనీ యాజమాన్యం కార్మికులతో వెట్టిచాకిరి చేయిస్తుందని కనీస సౌకర్యాలు కల్పించకుండా కార్మికులతో ఏ విధంగా పని చేపిస్తారని ఆయన ప్రశ్నించారు. సమస్యల సాధన కోసం ఐక్యంగా పోరాటాలు చేయాలని ఈ సందర్భంగా ఉప్పలయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కుక్కమూడి రవీందర్ లతోపాటు 70 మంది కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ఎన్నికలో అధ్యక్షులు పెంతల రవీందర్, ఉపాధ్యక్షులు కొమ్ముల భద్రయ్య, కక్కెర్ల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బొమ్మగాని సారయ్య, సహాయ కార్యదర్శి నాగనబోయిన రాజు, మంత్ర గోవర్ధన్, కోశాధికారి వేల్పుల సురేష్, కమిటీ సభ్యులు చీకటి బిక్షపతి, బి రాజబాబు ,ఏ రవి మడక హరికృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

పట్టాలు ఇచ్చి, పక్కాగృహాలు నిర్మించి ఇవ్వాలి

- వర్ధన్నపేట ఎమ్మెల్యేకు సీపీఎం నేతల వినతి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.నాగరాజు కి సిపిఎం హనుమకొండ జిల్లా ప్రతినిధి బృందం శుక్రవారం సుబేదారిలోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసారు. గోపాలపురం చెరువుశిఖంలో 2 సంవత్సరాల నుండి గుడిసెలు వేసుకొని నివాసముంటున్న పెదలపై జనవరి 10న అర్ధరాత్రి పోలీసు బలగంతో అధికార యంత్రాంగం బుల్డోజర్లు, ప్రొక్లైనర్లతో గుడిసెలను కూల్చి వేస్తు పేదలని భయాభ్రాంతులకు గురిచేసి విధ్వంసాన్ని సృష్టించడాన్ని వారి దృష్టికి తీసుకొచ్చారు. గోపాలపురం చెరువుశిఖం భూమిని కన్వర్షన్ చేసి గుడిసెలను వేసుకున్న పేదలకు వ్యక్తిగత పట్టాలిచ్చి పక్కాగృహాలు నిర్మించి ఇవ్వాలని సిపిఎం ప్రతినిధి బృందం కోరగా వారు ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని హామీఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన ప్రతినిధి బృందంలో సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్య, టి.ఉప్పలయ్య, జిల్లా కమిటీ సభ్యులు వాంకుడోతు వీరన్న, గొడుగు వెంకట్, జి.రాములు, మంద సంపత్ నాయకులు కె.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ మహిళ సావిత్రీబాయి పూలే



నవతెలంగాణ-సుబేదారి

భారతదేశంలో ఆధునిక భావాల పెంపుదలకు కృషి చేసిన మొదటి మహిళా అధ్యాపకురాలు సావిత్రిబాయి పూలే అని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్య అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని స్వారో విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాలలో ఏర్పాటుచేసిన మహిళా అధ్యాపకుల సన్మాన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రిన్సిపల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ 19వ శతాబ్దంలో భారత దేశంలో నెలకొన్న సాంప్రదాయక వ్యవస్థపై ఆధునిక భావాలతో కూడిన సామాజిక వ్యవస్థను నెలకొల్పాలని భావించిన సావిత్రిబాయి పూలే గొప్ప ఆదర్శరాలని ఆయన అన్నారు. అవమానాలు తట్టుకొని నిలబడగలిగిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా కళాశాలలోని మహిళ అధ్యాపకులు అందరినీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆచార్య హనుమంతు, సహాయక రిజిస్టర్ సరళ దేవి, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వార్డు ఆఫీసర్‌లు బాధ్యతతో విధులు నిర్వర్తించాలి : కమిషనర్



నవతెలంగాణ-వరంగల్

వార్డు ఆఫీసర్ లు బాధ్యత తో విధులు నిర్వర్తించాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హల్‌లో బల్దియాకు కేటాయించిన వార్డు ఆఫీసర్ల శిక్షణ శిబిరానికి కమీషనర్ హాజరై సమర్థవంతంగా నిర్వహించుటకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ గతంలో రెవిన్యూ విభాగంలో విఆర్ఎలుగా ఎలాంటి నిబద్దతతో విధులు నిర్వహించారో అదేపంథాను జీడబ్ల్యుఎంసీలో కొనసాగించాలని, ప్రతి వార్డు కు ఒక కార్పొరేటర్ ఉంటారని వారి సమన్వయంతో సంబధిత డివిజన్‌లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ము ఖ్యంగా రాబోవు 3 నెలల కాలంలో పన్ను వసూళ్ళ, శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, బిల్ కలెక్టర్ లు పన్ను వసూళ్లను క్షేత్ర స్థాయి లో జరు పుతారని, అట్టి విధానాన్ని పర్యవేక్షించి వందశాతం వసూళ్ల జరిగేలా చూడాల్సిన బాధ్యత వార్డు ఆఫీసర్ ల పైన ఉంటుందని, నీటి సరఫరాలో తలెత్తే సమస్యలు,లీకేజీ ల సంబంధ సమాచారం ఎప్పటికప్పుడు సేకరిస్తూ ఇంజనీరింగ్ అధికారుల తో సమన్వయం చేసుకుంటూ సమ స్యలను పరిష్కరిస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడడంతో పాటు, ప్రభుత్వం ప్రవేశ అమలు చేసే వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను కార్యక్రమాలను అ ర్హులైన లబ్ధి దారులకు చేరేలా చూడాలని ఈ సందర్భం గా కమీషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డిలు పాల్గొన్నారు.

మాదిగలను మోసం చేసిన బీజేపీ

- టీఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి



నవతెలంగాణ-హన్మకొండ

కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి చేయకుం డా మాదిగలను మోసం చేస్తున్న బిజెపి పార్టీ కి ఓటు తోనే బుద్ధి చెప్పాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం హన్మకొండ హరిత హోటల్ లో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ వంద రోజుల్లో వర్గీకరణ చేస్తానని మాట తప్పిన బిజెపి పార్టీకి, మోడీ ప్రభుత్వం కమిటీలపేరుతో కాలయాపన చేసి పార్లమెంట్లో బిల్లు పెట్టకుండా మాదిగలను మోసం చేసిందని ఆవేదన చెందారు. హైదరాబాద్ లో జరిగిన బహిరంగ సభలో స్వయంగా మోడీ వర్గీకరణ విషయంలో స్పష్టత ఇవ్వకుండా ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో కూడా ఎస్సీ వర్గీకరణ అంశం పెట్టకుండా మోసం చేసిందని దుయ్యబట్టాడు.

గతంలో లోకూర్ కమిషన్, రామచంద్ర కమిషన్, ఉషా మేహరా కమిషన్ స్పష్టంగా ఎస్సీ వర్గీకరణ అంశంపై నివేదిక ఇచ్చినప్పటికీ వాటిని పరిగణలోకి తీసుకోకుండా బిజెపి పార్టీ కావాలని మాదిగలను మోసం చేస్తుందని వంగపల్లి అన్నారు. బిజెపి ప్రభుత్వం దేశంలోనే ఎన్నో క్లిష్టతరమైన ఆర్టికల్ 370 , బాబ్రీ మసీద్ ,సిఏఏ-ఎన్ఆర్సి, మహిళా బిల్లు వరకు వారి అవసరాల నిమిత్తం పరిష్కారం చూపిన బిజెపి పార్టీ ఎస్సీ వర్గీకరణ విషయంలో ఎందుకు పరిష్కరించట్లేదు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మాదిగలపై బిజెపి ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఎస్సీ వర్గీకరణకోసం ప్రత్యేక సమావేశంన్ని ఏర్పాటు చేసి బిల్లుకు చట్టబద్ధ కల్పించి తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు.

ప్రణయ్‌భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మరుగునపడుతున్న సంక్రాంతి వైభవానికి ప్రాణం పోయాలనే చిన్న ప్రయత్నంలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని దర్గా కాజిపేట, సోమిడి, హనుమకొండ చౌరస్తాలోని బ్రహ్మణవాడ, రెడ్డికాలని, పెగడపల్లి డబ్బాలలో దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీని నిర్వహించడం జరిగింది. అన్ని ప్రాంతాల్లో కలిపి 300 మంది మహిళలు, యువతులు పాల్గొని ఉత్సాహంగా సంక్రాంతి సంప్రదాయాన్ని మైమరిపించే విధంగా ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. ముగ్గుల పోటీల వేదికలను ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్, 60వ డివిజన్ కార్పొరేటర్ డా, దాస్యం అభినవ్ భాస్కర్ సందర్శించి పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న ఆడబిడ్డలందరికి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన లయన్స్ క్లబ్ పద్మజాదేవి బందానికి ఆయన కతజ్ఞతలు తెలిపారు.

వాడివేడిగా సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

ప్రజా సమస్యలపై జరిగే మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం వాడీవేడిగా సాగింది. మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మేకల స్వప్న అధ్యక్షతన ఎంపీడీవో తుర్పాటి సునీత ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సభకు ముఖ్య అతిథులుగా జెడ్పీ చైర్మన్ డాక్టర్ మారెపల్లి సుధీర్ కుమార్ హాజరయ్యారు. సర్వసభ్య సమావేశనికి హాజరు కాగ భావుపెట్ సర్పంచ్ దాట్లా రాము ఎంపీటీసీ ఇంద్రసేనారెడ్డిలు మాట్లాడుతున్న సమయంలో జెడ్పీ చైర్మన్‌కు ప్రశ్నించడంతో ఇరువురి మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. సమావేశానికి రాని ప్రభుత్వ అధికారులు, చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు. సమావేశాలకు గైర్హాజరవుతున్న ఎక్సైజ్, సాంఘిక సంక్షేమ, ఆర్టీసీ శాఖల అధికారులు వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని సభ్యులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తహశీల్దార్. జగత్ సింగ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బూరుగుల రామారావు, ఎంపీటీసీ ల అధ్యక్షులు కడారిరాజు, ఎంపీటీసీ చెవుల కొమురయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.



నవోదయ టాలెంట్ టెస్టులో భవిత కోచింగ్ సెంటర్ విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ-నర్సంపేట

నవోదయ టాలెంట్ టెస్టులలో భవిత కోచింగ్ సెంటర్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రతిభను కనపర్చారు. గీతాంజలి డీజీ స్కూల్ నిర్వహించిన నవోదయ మాక్ టెస్టులో కే.కుశులు(2000), రెండో ర్యాంకు, జీ వైష్ణవీ (1000) మూడో ర్యాంకులు సాధించగా బిట్స్ స్కూల్‌లో నిర్వహించిన టాలెంట్ టెస్టులో 10 ర్యాంకులలో 8 ర్యాంకులు భవిత కోచింగ్ సెంటర్ విద్యార్థులు దక్కించుకున్నారు. కే.కుశులు మొదటి ర్యాంకును (3000), రెండో రాంకు ఎం.కనిష్క, మూడో ర్యాంకు వీ.సమీరారెడ్డి(1000) సాధించగా వీ.సంజయ్, ఎం. అనన్యా, వీ.నిత్యశ్రీ, కే.సహస్ర, వర్షిత్, జీ. వైష్ణవీ అనే విద్యార్థులు ఉత్తమ ర్యాంకులను సాధించారు. ర్యాంకులను సాధించిన విద్యార్థులను కోచింగ్ సెంటర్ డైరెక్టర్ శేర్ల సంతోష్ కుమార్, ప్రిన్సిపాల్ శేర్ల సంజన అభినందించారు.

ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేక్‌కట్ చేసి ప్రియాంక గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిర, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శివరాజ్ యాదవ్, పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చి రెడ్డి, పిఎసిఎస్ వడ్లకొండ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, కౌన్సిలర్ వంగాల కళ్యాణి, మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు కాముని జయ, కాంగ్రెస్ లీగల్‌సేల్ ప్రధాన కార్యదర్శి ఆలేటి సిద్దిరాములు, నాయకులు బొట్ల నర్సింగరావు, దాసరి క్రాంతి, పాము కుంట్ల మధు, బడికె కృష్ణస్వామి, కాముని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేటి ఎల్లవ్వ ఆదాయం 1.30 లక్షలు

నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని బమ్మెర గ్రామ శివారులో గల ఆలేటి ఎల్లవ్వ ఆదాయం 1,30 వేలు వచ్చిందని గ్రామ సర్పంచ్ జలగం నాగభూషణం తెలిపారు. ఈనెల 16న ఆలేటి ఎల్లవ్వ జాతరను పురస్కరించుకొని శుక్రవారం బమ్మెరలో ఏర్పాటు చేసిన వేలం పాట కార్యక్రమంలో బహిరంగ వేలాన్ని నిర్వహించామని సర్పంచ్ నాగభూషణం తెలిపారు. వేలం పాటలో బమ్మెర గ్రామానికి చెందిన బత్తిని మదన్మోహన్ 80 వేలతో కొబ్బరికాయలు అమ్ముకునేందుకు కైవసం చేసుకున్నారు. అమ్మవారి దర్శనం టికెట్ వేలం 25 వేలతో రాసాల రాజు, వాహనాల పార్కింగ్ కోసం 12వేల ఐదు వందలతో నునావత్ చళపతి, దుకాణాల ఏర్పాటు కోసం అనుమతికి 9వేల 500తో లునావత్ శంకర్, ప్రసాదం విక్రయం కోసం 3 వేలతో పెద్దూరి సందీప్‌లు కైవసం చేసుకున్నారు. ఈనెల 15న సాయంత్రం బండ్లు తిరుగుట, 16న ఉదయం బోనాలు, 8 గంటలకు పట్నాలు ఉంటాయని, జాతరను విజయవంతం చేయాలని కోరారు. వేలం పాట కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు

నవతెలంగాణ-రఘునాథపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు కోరారు. మండల కేంద్రంలో సీపీఎం పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం మైలరం వేంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రాపర్తి రాజు మాట్లాడుతూ మండలంలో అనేక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారం కోసం స్థానికంగా ఆందోళనలు పోరాటాలు చేపట్టాలన్నారు. ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్ల సమస్యలను పరిష్కరించాలని, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అనునిత్యం ప్రజల కోసం పోరాడే సీపీఎంను మండలంలో మరింత పటిష్టం చేసేందుకు అభివృద్ధికి తోడ్పడేలా పార్టీ గ్రామస్థాయి నాయకత్వం సిద్ధం కావాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కమిటి సభ్యులు పొదల నాగరాజు, మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, మండల కమిటి సభ్యులు కాదరి ఐలయ్య, కాదరి అంజనేయులు, రవి తదితరులు పాల్గొన్నారు.



నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ భిక్షం

నవతెలంగాణ-జనగామ

నూతన జాతీయ విద్యా విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం డిమాండ్ చేశారు. అందరికీ విద్య, అందరికీ ఉపాధి కల్పించాలని కోరుతూ మరో 15 లౌకిక విద్యార్థి సంఘాలతో కలిసి శుక్రవారం ఢిల్లీలో నిర్వహించిన ఛలో ఢిల్లీ కార్యక్రమానికి జనగామ జిల్లా నుండి ఎస్ఎఫ్ఐ విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్మభిక్షం మాట్లాడుతూ ఛలో పార్లమెంట్ కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు. పార్లమెంట్ ముట్టడికి దేశం నలుమూలల నుండి వేల సంఖ్యలో విద్యార్థులు చేరుకున్నారని దేశ రాజధాని బీజేపీకి వ్యతిరేఖంగా చేసిన నినాదాలతో మారుమోగిందన్నారు. ఢిల్లీ పోలీసులు వేలసంఖ్యలో మోహరించిన విద్యార్థులు వెనక్కి తగ్గలేదన్నారు. నూతన జాతీయ విద్యా విధానంలో ఆశయాలు, ఆదర్శాలు వినడానికి బాగుంటాయనీ, కానీ మన దేశ విద్యా వ్యవస్థలో దీని అమలు అంత తేలిక కాదన్నారు. కేంద్రం విద్యారంగంపై పూర్తి నియంత్రణ కోసం ప్రయత్నిస్తోందన్నారు. తమ హిందుత్వ భావాజాల వ్యాప్తికి ప్రయత్నిస్తూనే ప్రభుత్వ విద్యను కార్పొరేట్ శక్తులకు అప్పగించే కుట్ర చేస్తోందన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, అందరికీ ఉచిత విద్య, అందరికీ ఉపాధి కల్పించాలని భారత దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పార్లమెంట్ మార్చ్ నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సందీప్, జిల్లా నాయకులు యకన్న, సందీప్, విశాల్, మహేష్, స్రవంతి, అభినయ తదితరులు పాల్గొన్నారు.



పోతుగంటి నర్సయ్య సేవలు మరువలేనివి

- మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు రవీందర్

నవతెలంగాణ-పాలకుర్తి

చెన్నూరు ఉన్నత పాఠశాలను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దడంతో పాటు, విద్యలో విద్యార్థినీ, విద్యార్థులను ప్రోత్సహించి ఉన్నత శిఖరాలకు ఎదిగే విధంగా కృషి చేసిన మాజీ ప్రధానోపాధ్యాయుడు పోతుగంటి నర్సయ్య సేవలు మరువలేనివని మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ కొనియాడారు. ఎనిమిదేళ్లుగా చెన్నూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పనిచేసిన నర్సయ్య మండలంలోని వావిలాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా బదిలీపై వెళ్లడంతో శుక్రవారం చెన్నూరు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతోపాటు విద్యార్థిని, విద్యార్థులు, గ్రామస్తులు గజమాలతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రుత అధ్యక్షతన జరిగిన వీడ్కోలు సమావేశంలో గ్రామ సర్పంచ్ పుష్కురి పార్వతి రాజేశ్వరరావుతో కలిసి గంట రవీందర్ మాట్లాడుతూ చెన్నూరు ఉన్నత పాఠశాలను రాష్ట్ర స్థాయిలో ద బెస్ట్ పెర్ఫార్మెన్స్ స్కూల్‌గా అవార్డు పొంది రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చిన ఘనత నర్సయ్యకు దక్కుతుందన్నారు. పాఠశాలను సుందరంగా తీర్చిదిద్ది స్వచ్ఛ అవార్డు వచ్చే విధంగా కృషి చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థిని, విద్యార్థులను తీర్చిదిద్దినందుకు జిల్లా స్థాయిలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంతో పాటు పాఠశాల విద్యార్థిచే దేశాలు రాజధానులను అతి తక్కువ సమయంలో అనర్గళంగా చెప్పేందుకు కృషి చేశారని, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో పేరు నమోదు చేసుకోవడం నర్సయ్య కృషికి నిదర్శనం అన్నారు. ఇండియా బుక్ ఆఫ్ రికార్డు'లో కూడా చెన్నూరు పాఠశాల పేరును నమోదు చేయడం స్ఫూర్తిదాయకమన్నారు. సన్మాన గ్రహీత నర్సయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చేపట్టినందుకుఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పుస్కూరి కళింగరావు, ఎస్ఎంసి చైర్మన్ అబ్బాస్, వేణు, వెంకటయ్య, అంజయ్య,నాజర్, బేతి సోమన్న, ముంజల రవి, ఏనుగ యాకన్న, నరసింహులు,జోడు యాకన్న, ఉపాధ్యాయులు సోమయ్య, శ్రీనివాస్ గుప్తా, శోభ, కవిత, లావణ్య, శ్రీనివాస్, రమేష్, ఎస్ఎంసి సభ్యులు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, యువకులు, విద్యార్థిని, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

అవినీతి నిరోధక శాఖ దాడులతో...

ఆందోళనలో ఉద్యోగులు..!

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

అవినీతి నిరోధక శాఖ అధికారులు చేస్తున్న దాడులతో జిల్లాలో ఉద్యోగులు బెంబేలెత్తుతున్నారు. మొన్న మున్సిపల్ కమిషనర్ రజిత, నిన్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రశాంత్, నేడు ఎవరు అనే పరిస్థితి నెలకొంది. సాక్షాత్తు జిల్లా సచివాలయంగా పిలుచుకునే కలెక్టరేట్లోనే అవినీతికి మరిగిన లంచావతారాలు బయటపడడంతో ఆందోళనకర పరిస్థితి నెలకొంది. పైస్థాయి ఉద్యోగుల సంగతేమో కానీ కిందిస్థాయి ఉద్యోగుల పరిస్థితి దారుణంగా మారుతుంది. 'పట్టుకోమంటే కప్పకు కోపం-విడవమంటే పాముకు కోపం' సామెతను గుర్తుకు తెచ్చేలా కింది స్థాయి ఉద్యోగుల పరిస్థితి తయారైంది. అధికారులు చెప్పిన మాట వినక తప్పని పరిస్థితి. కానీ అధికారుల మాట విన్నపక్షంలో వారితోపాటు తాము కూడా బలైపోతున్నామని కిందిస్థాయి ఉద్యోగుల మనోవేదన. గత నవంబర్ 19న మున్సిపాలిటీ కమిషనర్ రజిత అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కిన సమయంలో కూడా తన డ్రైవర్ ద్వారా అవినీతి సొమ్మును సమకూర్చుకున్న విషయం అందరికీ తెలిసిందే. ఇప్పుడు కూడా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రశాంత్ తన కింది స్థాయి ఉద్యోగి అస్గర్ ద్వారా అవినీతి సొమ్మును సేకరించినట్లు అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ సాయిబాబా స్పష్టం చేసిన సంగతి ఈ సందర్భంగా గమనార్హం. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలు వివిధ పనుల సాధన కోసం నిత్యం జిల్లా సచివాలయానికి వస్తుంటారు. జనంతో కలెక్టరేట్ కిటకిటలాడుతూ ఉంటుంది. ముఖ్యంగా గ్రీవెన్స్ డే సందర్భంగా సోమవారం ఆ రద్దీ మరింతగా ఉంటుంది. జిల్లా సచివాలయంలో నిత్యం సాధారణ ప్రజలతో మమేకమయ్యే పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ, ఖజాన, వాణిజ్య పన్నుల కార్యాలయం, హౌసింగ్, ఇరిగేషన్, పంచాయతీరాజ్ శాఖల ఇంజనీరింగ్ ప్రధాన కార్యాలయాలు, జిల్లా విద్యాశాఖ, జిల్లా ఇంటర్మీడియట్ శాఖ, పరిశ్రమల శాఖ జిల్లా కార్యాలయం, సహకార శాఖ కార్యాలయాలు కొలువుదీరి ఉన్నాయి. ఆయా కార్యాలయాలతో ప్రజలకు ఏదో ఒక పని ఉంటూనే ఉంటుంది.

అధికారులది సాహసమే...

అవినీతి అధికారులకు గత నవంబర్ 19న చిక్కిన మున్సిపల్ కమిషనర్ రజిత, నిన్న ఏసీబీ చేత ట్రాప్ చేయబడ్డ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రశాంత్‌లు తమ కింది స్థాయి ఉద్యోగుల ద్వారా అవినీతి సొమ్ము తీసుకుంటూ దొరికిపోయినది మాత్రం వారి వారి కార్యాలయాల్లోనే. ఆయా సమయాల్లో ఆయా ఉన్నతాధికారులు ఇరువురు కూడా తమ తమ కుర్చీలో ఆసీనులై ఉన్నారు. సిబ్బంది ద్వారా సేకరించిన అవినీతి సొమ్మును తీసుకునేందుకు రెడీగా ఉన్నట్లు చూసిన వారికి ఆ సన్నివేశాలు గోచరిస్తున్నాయి. మున్సిపాలిటీ కార్యాలయం నిత్యం పదుల సంఖ్యలో ఉన్న ఉద్యోగులు, వందల సంఖ్యలో పారిశుధ్య కార్మికులతో పాటు వివిధ పనుల నిమిత్తం వచ్చే పట్టణ ప్రజలతో కిటకిటలాడుతూ ఉంటుంది. ఇక జిల్లా సచివాలయమైన కలెక్టరేట్ గురించి చెప్పాల్సిన అవసరం లేదు. ఎంతో ప్రజలతో బిజీగా ఉండే ప్రాంతాల్లో వేలకొద్దీ సొమ్మును అక్రమ మార్గం ద్వారా తీసుకుంటూ పట్టుబడుతుండడం పట్ల జిల్లా ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. అధికారుల సాహసానికి సలాం అంటూ చతరోక్తులు విసురుతున్నారు. మున్సిపాలిటీ కమిషనర్ రజిత 40 వేలు, డిఎంహెచ్ఓ 50 వేలు తీసుకుంటూ పట్టుబడ్డ సంగతి ఈ సందర్భంగా గమనార్హం. నిత్యం జనంతో కితకితలాడుతున్న ప్రధాన కార్యాలయాల్లోనే ఇంత అవినీతి బాగోతం జరుగుతుండగా జన సంచారం అంతగా ఉండని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న తతంగం తెలియనిదేవరికి. జనం అందరికీ తెలిసిన ఏజెంట్ సంస్కృతి ఉన్న రవాణా శాఖ, రిజిస్ట్రేషన్ తదితర కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులు, కిందిస్థాయి సిబ్బంది ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని ఆందోళనకర పరిస్థితుల్లోనే ఉన్నారు. దొరికితేనే దొంగ దొరకనంత కాలం దొంగ కూడా దొరవుతున్నాడు.


(ఫైల్ ఫోటో)

పేరొకరిది - సొమ్మొకరికి..!

- బయట బోర్డులపై కనిపించేదొకరు..!
- లోపల వైద్యం చేసేది మరొకరు..!
- వైద్యాన్ని దోచుకుంటున్న దళారులు..!

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా కేంద్రమైన జనగామ పట్టణంలో వైద్య రంగం వింత పోకడలు పోతోంది. ఇష్టానుసారంగా దోచుకుంటడడంతో వైద్యం పేదవాడికి అందని ద్రాక్షగా మారింది. ఇటు రోగాన్ని, అటు వైద్యాన్ని డబ్బుగా మార్చుకునేందుకు కొత్త మాఫియా అవతరించింది. పట్టణంలో ప్రధాన రోడ్డుపై సొంత బిల్డింగ్ ఉంటే చాలు అక్కడ పేరెన్నిక గల వైద్యుల పేర్లతో బోర్డు వెలుస్తుంది. బయట చూడడానికి ఔట్ పేషెంట్ క్లినిక్ లాగా కనిపిస్తున్నప్పటికీ అక్కడ పెద్ద పెద్ద డాక్టర్లు చేసే ఆపరేషన్లు కూడా జరుగుతున్నాయి. ఇదంతా సంబంధిత అధికారులకు తెలిసి జరుగుతున్నప్పటికీ ఈ మాఫియా చేతులకు అడ్డు అదుపు లేకుండా పోతుంది.ల్యాబ్‌లలో పనిచేసే సిబ్బంది, సంబంధిత మెడికల్ షాపులలో పనిచేసే వ్యక్తులతోపాటు ఆర్ఎంపీ డాక్టర్లు స్పెషలిస్ట్ డాక్టర్లుగా అవతారాలు ఎత్తుతారు. చిన్న చిన్న సర్జరీలతోపాటు భారీ ఆపరేషన్లు కూడా చేసేస్తున్నారు. ఇదంతా బోర్డులపై పేరున్న ఉన్న డాక్టర్లకు తెలిసి జరుగుతుందో, తెలియక జరుగుతుందదో అంతు పట్టడం లేదు. కానీ బోర్డులపై పేరు ఉన్న డాక్టర్లలో చాలామంది ప్రభుత్వ వైద్యులుగా కొనసాగుతున్న వారే కావడం గమనార్హం. జనగామ వైద్యరంగంలో పేరొకరిది - ఊరొకరిది, సొమ్మొకడిది-సోకొకడిది అన్నట్టుగా ప్రచారం జరుగుతుంది. జనగామ పట్టణంలో కృష్ణా కళామందిర్ గణేష్ వాడ నుండి బస్టాండ్ వరకు ప్రధానమైన మూడు రహదారుల ఇరువైపు వైద్య రంగం విస్తరించి ఉంది. ఇప్పటికే పలుమార్లు శంకర్ దాదా ఎంబీబీఎస్‌లు పట్టుబడిన సంఘటనలు కూడా ఉన్నాయి. హైదరాబాదులో కార్పొరేట్



ఆసుపత్రిలో చిన్న ఉద్యోగిగా పనిచేసిన వ్యక్తి జనగామలో రెండు సంవత్సరాల పాటు ప్రధానమైన డాక్టర్‌గా కొనసాగిన సంఘటనను ప్రజలు ఇప్పటికీ మర్చిపోనేలేదు. స్థానిక పోలీసులతో కలిసి హైదరాబాద్ నుంచి వచ్చిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు అతన్ని అరెస్టు చేసిన విషయం అందరికీ తెలిసింది. అదొక తరహా మోసం కాగా ప్రస్తుతం జనగామ పట్టణంలో జరుగుతున్నది ఇంకో దగా.

బోర్డులపై పేరొకరిది - లోపల వైద్యం చేసేది ఆర్ఎంపీలు...

పట్టణంలో బస్టాండ్ పరిసరాల చుట్టూ వైద్యరంగం విస్తరించి ఉంది. ప్రధానమైన మూడు రహదారులకు ఇరువైపులా ఆసుపత్రులు కొలువుదీరి ఉన్నాయి. ఇందులో సగం మాత్రమే సరైన వైద్యశాలలుగా చెప్పవచ్చు. సగానికి పైగా దావఖానాలు నిబంధనలకు విరుద్ధంగానే సాగుతున్నాయననే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బయట బోర్డులపై ఉన్న వైద్యులు కానీ, బోర్డులపై పేర్కొన్న అర్హతలు ఉన్న డాక్టర్లు కానీ చాలా దావాఖానాల్లో లోపల కనిపించరు. లోపల కనిపించేది ఆర్ఎంపీలు, అక్కడ పనిచేసే సిబ్బంది, మందుల దుకాణాల్లో ఉండే ఉద్యోగులు. యథేచ్ఛగా సర్జరీలు కూడా చేస్తుండడం గమనార్హం. సొంత బిల్డింగు ఉంటే పర్వాలేదు, లేని పక్షంలో ఓ భవనం అద్దెకు తీసుకొని పేరెన్నిక గల డాక్టర్ పేరుతో భారీ అర్హతలతో బోర్డు తగిలించి లోలోపల అనర్హులు వైద్యం అందిస్తున్నారు. బయట బోర్డుల్లో పేరున్న వైద్యులు పట్టణంలో సుపరిచితులే కావడం విశేషం. వైద్య రంగంలో జనగామలో ఈ అన్యాయాన్ని అరికట్టాలంటే సంబంధిత వైద్యుల పై కూడా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పట్టణ ప్రజలు కోరుతున్నారు. వీరిపై పర్యవేక్షణ చేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు వారి విధి నిర్వహణ సరిగ్గా చేయకపోవడం వల్లనే ఈ పరిస్థితి దాపురించిందని రోగులు వాపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యానికి కారణమేమిటో అందరికీ తెలిసింది.

స్పందించని అధికారులు...

జిల్లా కేంద్రంలో పక్కదారి పడుతున్న వైద్య రంగాన్ని సరిదిద్దే దిశలో ఏమేం చర్యలు తీసుకుంటున్నారో తెలుసుకునేందుకు ఫోన్లో సంప్రదించగా ప్రయత్నించగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు స్పందించలేదు. ఈ విషయంలో కలెక్టర్ ప్రత్యేకంగా స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రణాళిక ప్రకారం చిత్తశుద్ధితో పని చేయాలి

- జిల్లా కలెక్టర్ శివలింగయ్య

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రణాళిక ప్రకారం గ్రామస్థాయిలో అభివృద్ధి పనులు నిర్వహించాలని, గ్రామాల అభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని, అభివృద్ధి పనుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి (ఓరియంటేషన్ ప్రోగ్రాం ఆన్ జీపిడిపి/బిపిడిపి/ డిపిడిపి (2025-25) సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటికి తాగునీరు సరఫరా పూర్తి స్థాయిలో వాటర్ సప్లై నివేదికను గ్రామాల వారీగా ఈనెల 17న ఎంపీడీవోలు సమర్పించాలని ఆదేశించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు వందరోజుల పని కల్పించాలని చెప్పారు. ప్రతి గ్రామంలో ఒక రోజుకు మినిమం 50 మందిని పనిలోకి తీసుకోవాలన్నారు. వాటికి సంబంధించిన వివరాలన్నింటిని వారం వారం నివేదిక రూపంలో ఇవ్వాలని చెప్పారు. వీటన్నింటిని సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈనెల 17న మొదటి గ్రామ సభ, 22న 2వ గ్రామసభ నిర్వహించాలన్నారు. జనవరి 31 వరకు 100 శాతం పన్నుల చెల్లింపు జరగాలన్నారు. తడి చెత్త-పొడి చెత్త వేరువేరుగా 100 శాతం సేకరించాలన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మర్ పింకేశ్ కుమార్ మాట్లాడుతూ



ఇంటింటికి మరుగుదొడ్ల నిర్మాణం 100 శాతం పూర్తి చేయాలని, సక్రమంగా సర్వే నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. గ్రామపంచాయతీ స్థాయిలో అన్ని విభాగాలు 70 శాతం పనులలో పురోగతి సాధించాలన్నారు. ఈనెల 25 లోగా పంచాయతీలు వారి ప్లాన్లను అప్లోడ్ చేయాలన్నారు. స్వచ్ఛభారత్ మిషన్లో భాగంగా గ్రామస్థాయిలో ఇంటింటి మరుగుదొడ్ల నిర్మాణం 7 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ రంగాచారి, సిపిఓ ఇస్మాయిల్, డిఆర్డిఓ మొగులప్ప, జిల్లా అధికారులు, పంచాయతీ కార్యదర్శిలు, ఎంపీడీవోలు, ఎంపిఓలు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

యువతను సన్మార్గంలో నడపేందుకు క్రీడలు దోహదం

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

గ్రామీణ యువత పెడదారిలో పడకుండా తప్పుడు మార్గం దిశగా వారిని నిరోధించాలంటే, క్రీడలు దోహదపడతాయని, యువత దృష్టి క్రీడల వైపు మరల్చాలనే కడియం ఫౌండేషన్ సహకారాన్ని అందిస్తూ క్రీడలను ప్రోత్సహిస్తున్నామని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని చాగల్లు గ్రామంలో 16వ రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు, కడియం ఫౌండేషన్ సహకారంతో, స్వాగత్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం జ్యోతి ప్రజ్వలన చేసి, కబడ్డీ ఆటలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కడియం మాట్లాడుతూ చాగల్ గ్రామం కబడ్డీ ఆటకు పెట్టింది పేరుగా నిలిచిందన్నారు. ప్రతీ ఏడాది జరిగే ఈపోటీలకు దాతలు ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. 16సంవత్సరాలుగా స్వాగత్ యూత్ అసోసియేషన్ సారథ్యంలో ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనసాగించడం పట్ల, వారి క్రమశిక్షణతో సాధ్యమవుతుందని అభినందించారు. కడియం ఫౌండేషన్, స్వాగత్ యూత్ అసోసియేషన్, చాగల్ గ్రామానికి మంచి పేరు తేవాలని సూచించారు. క్రీడా స్ఫూర్తితో యువత ఉన్నత స్థానానికి చేరుకునే వీలుంటుందన్నారు. జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి మాట్లాడుతూ క్రీడల్లో గెలుపొందిన జట్లకు కడియం ఫౌండేషన్ సహకారంతో మొదటి, రెండవ బహుమతి రూ.60వేలు, రూ.40వేలు, 3వ బహుమతి రఘునాథపల్లి మాజీ జెడ్పిటీసీ రూ. 30వేలు, 4వ బహుమతి కందుల రేఖా గట్టయ్య రూ.20వేలు, 5వ బహుమతి అంబటి సత్యనారాయణ రాజు రూ.15వేలు, 6వ బహుమతి తోట కిరణ్ రూ. 10వేలు దాతల సహకారంతో అందజేయనున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు ఆటలు ముగిసేంత వరకు సకలసౌకర్యాలు అందుబాటులో ఉంటాయని, కాగా అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని క్రీడా పోటీలను విజయవంతం చేయాలన్నారు. మరిన్ని వివరాల కోసం 9966868076, 9701949689, 9010255898, 9963863436, 9966638001 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. అంతేకాకుండా ఉప సర్పంచ్ పొన్న రజిత రాజేష్ ఆటగాళ్లకు టీషర్ట్స్, ప్రోత్సాహక దాతలుగా చిల్పూర్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, చిల్పూర్ సర్పంచ్ ఉద్దేమారి బాలరాజు, నాయకులు రాపోలు మధుసూదన్ రెడ్డి, ఇనుగాల యుగేందర్ రెడ్డి, దోమల ప్రభాకర్, మాదాసు వెంకటేష్, తోట వెంకన్న, పెసరు రమేష్ ప్రోత్సాహక దాతలుగా ఉన్నారన్నారు. అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పొన్నం రజిత రాజేష్, జిల్లా నాయకులు బెలిదే వెంకన్న, పొట్లపల్లి శ్రీధర్ రావు, రాపోలు మధుసూదన్ రెడ్డి, కోతి రాములు, మండల ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్, స్వాగత్ యూత్ అధ్యక్షుడు కూన రాజు, ఎస్ఎంసీ చైర్మన్ సమ్మయ్య, అమీర్, అన్నెపు ఐలయ్య, సతీష్, యాదగిరి, యూత్ అధ్యక్షుడు పొన్న రాజేష్, మహేష్, రంగు యాకయ్య, అన్నెపు అనిల్, రాజు, రమేష్, ప్రజేశ్, శ్రీకాంత్, దోమల అరుణ్, స్వాగత్ యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : నర్సింహారావు

- అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా సిద్దిమల్లయ్య ఎన్నిక

నవతెలంగాణ-జనగామ

సమాజంలోని అన్ని వర్గాలలో ప్రభుత్వాలు వృద్ధుల పోషణ,రక్షణ కోసం రూపొందించిన చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండడం అనివార్యం అని తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నరసింహా రావు అన్నారు. శుక్రవారం లయన్స్ భవన్ ఆవరణలో జరిగిన అసోసియేషన్ జనగామ జిల్లా సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర శాసనమండలిలో మున్సిపాలిటీలలో గ్రామపంచాయతీలలో అసోసియేషన్ సభ్యులను కో-ఆప్షన్ సభ్యులుగా తీసుకొనుటకు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కార్యదర్శి డాక్టర్ మొగిలి గౌడ్, వెంకటయ్య గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి టి.వీరేశం, జనగామ ప్రాంతానికి చెందిన నాయకులు ఏ.రామస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి, లయన్స్ మాజీ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు, అల్లాడి ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జనగామ జిల్లా నూతన కమిటీ ఎన్నుకున్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక...

తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జనగామ జిల్లా అధ్యక్షునిగా తీగల సిద్ధి మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా తాళ్ళ వెంకటమల్లారెడ్డి, కోశాధికారిగా వి.రమేష్, ఉపాధ్యక్షులు గాదె క్యాథరిన్, గాదె ప్రకాశ్, మహమ్మద్ లతీఫ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా అల్లాడి ప్రభాకర్ రావు, సహాయ కార్యదర్శులుగా టి. సుకేశినిరాణి, ఎండి. ఆజంఅలి, పకీర్ యాదగిరి రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా బెజుగం బిక్షపతి, మల్లం ప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలోనే వారితో రాష్ట్ర అధ్యక్షుడు ప్రతిజ్ఞ ప్రమాణ స్వీకారం చేయించారు.ఈసమావేశంలో హరిబాబు, విజయ్ కుమార్, మహబూబ్‌రెడ్డి, జగదీశ్వరచారి, లక్ష్మీనారాయణ, డాక్టర్ జి.సీతారాం, రామచంద్రం, రాజయ్య, జంగారెడ్డి, ఏకనాథం, విష్ణువర్ధన్ రెడ్డి, పోకల వెంకటేశ్వర్లు, సత్తయ్య, కృష్ణమూర్తి, అంజనేయులు, జబ్బార్, అఫ్జల్ పాల్గొన్నారు.

దుకాణాలు, పాన్ షాపులపై పోలీసుల దాడులు

నవతెలంగాణ-పాలకుర్తి



మత్తు పదార్థాలతో పాటు గంజాయి రహిత సర్కిల్‌గా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తామని పాలకుర్తి సీఐ దేవనపల్లి విశ్వేశ్వర్ అన్నారు. వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల ఎస్సైలు తాళ్ల శ్రీకాంత్, బండి శ్రావణ్ కుమార్, శ్రావణ్ కుమార్‌లతో కలిసి దుకాణాలు షాపులపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్ మాట్లాడుతూ మత్తుపదార్థాల నివారణకు ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు. గంజాయి సరఫరా చేస్తే క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. మత్తు పదార్థాల మత్తులో మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలపై కఠినంగా వ్యవహరిస్తామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు. గుడుంబా తయారీ కోసం నల్ల బెల్లంతో పాటు పటిక సరఫరా చేసే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, గుడుంబా నివారణకు చర్యలు చేపడతామని తెలిపారు. మత్తు పదార్థాలకు బానిసై యువత పెడదారి పడుతుందని, కుటుంబాలు వీధిన పడుతున్నాయని తెలిపారు. పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల్లో కిరాణం షాపులతో పాటు పాన్ షాపులలో మత్తు పదార్థాలు లభిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. దొంగ చాటుగా అమ్మేందుకు కొంతమంది యత్నిస్తున్నారని, వివరాలను సేకరించి పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. గుడుంబా గుట్కా గంజాయి నివారణతో పాటు మత్తుపదార్థాల నివారణలో ప్రత్యేక దృష్టి పెట్టె పోలీస్ సిబ్బందిని గుర్తిస్తామని, ప్రత్యేక రివార్డును అందజేస్తామని తెలిపారు. దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వృత్తిపట్ల నిబద్ధతతో పని చేయాలి

- వైద్య విధాన పరిషత్ జేఏసీ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-జనగామ

వైద్య సిబ్బంది వృత్తి పట్ల నిబద్ధతతో పనిచేయాలని జనగామ జిల్లా వైద్య విధాన పరిషత్ కోఆర్డినేటర్ డాక్టర్ సుగుణాకర్ రాజు, టిఎన్జీఓస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి కాజా షరీఫ్ అన్నారు. శుక్రవారం స్థానిక గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ జనగామలో తెలంగాణ వైద్యవిధాన పరిషత్ ఉద్యోగుల జేఏసీ క్యాలెండర్ టీవీ జెఏసి కో కన్వీనర్ బైరపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆవిష్కరణ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ స్టాఫ్ నర్స్‌లకు జీవో నెంబర్ 317 అమలు చేస్తూ అలాట్మెంట్ చేస్తూ ఉత్తర్వులు త్వరలో వెలువడనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీవీ విపి విభాగం ఆఫీసు సీనియర్ అసిస్టెంట్ ఎండి.నదీమ్, ఇన్చార్జి నర్సింగ్ సూపరింటెండెంట్ ఇందిరా, హెడ్ నర్స్ స్వరూపరాణి, స్టాఫ్ నర్సులు కె.లక్ష్మి, స్వర్ణలత, నాగమణి, అరుణ కుమారి, సైదా,పారామెడికల్ సిబ్బంది ఎండి.సలీం, భాస్కర్, రమేష్, మహేష్, రమేష్, రాంప్రసాద్, శ్రీనివాస్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో 2024 క్యాలెండర్‌ను ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ జాతీయ కమిటీ ఉపాధ్యక్షులు, పార్నంది రామయ్య, సంగం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి పర్వతం తిరుపతి, మహబూబాద్ జిల్లా కమిటీ నాయకులు మద్దెల వీరస్వామి, చెవుల నాగార్జున, దాసరి మహేందర్, జె.యాకయ్య, భీమాండ్ల సారయ్య, మోకాళ్ల వెంకన్న, చింత బాలయ్య, గూగులోత్ లాలూ నాయక్, ధరావత్ భద్ర నాయక్, బోడ దేవేందర్, కడారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జర్మనీ, జపాన్‌లో ఉద్యోగ అవకాశాలు

- ఉపాధి అధికారి రామకృష్ణ

నవతెలంగాణ-మహబూబాబాద్

జపాన్, జర్మనీలలో నర్సింగ్ ఉద్యోగ అవకాశాల కోసం ఆసక్తి కల్గిన అభ్యర్థుల నుండి తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్పవర్ కంపెనీ లిమిటెడ్ దరఖాస్తులను ఆహ్వానిస్తోందని జిల్లా ఉపాధి అధికారి ఆర్‌డియన్ వి రామకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జపాన్‌లో నర్సింగ్ ఉద్యోగ అవకాశాల కోసం 22-30 సంవత్సరాల వయస్సు గల బీఎస్సీ జీఎన్ఎం/ఏఎన్ఎం డిప్లొమా హెూల్డర్లు దరఖాస్తు చేసుకోవచ్చని అభ్యర్థులకు నెలకు 1.5-1.8 లక్షలు వేతనం పొందవచ్చునని తెలిపారు. అదేవిధంగా జర్మనీలో నర్సింగ్ అప్రెంటీస్‌షిప్ ప్రోగ్రామ్ కోసం 18-28 సంవత్సరాలు ఉండి ఇంటర్ 60 శాతం లేదా ఎక్కువ మార్కులు సాధించిన వారు దరఖాస్తు చేసుకోవాలని, శిక్షణ సమయంలో నెలకు 1 లక్ష స్టైపెండ్, ఉద్యోగ నియామకం తర్వాత నెలకు 3 లక్షల జీతం పొందుతారని, జపనీస్, జర్మన్ భాషలపై రెసిడెన్షియల్ శిక్షణ, అవసరమైన వృత్తిపరమైన నైపుణ్యాలు ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్‌లో నేర్పించబడుతాయని రెజ్యూమ్‌లను tomcom.germany@gmail.com మెయిల్ లేదా 8919047600/9573945684/6302292450 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.



అయ్యప్ప స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ అభివృద్ధి

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

అయ్యప్ప స్వామి ఆశీస్సులతో పాలకుర్తి నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని పాటిమీద ఆలయంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు, అయ్యప్ప మాలధారుడు సోమ రాజశేఖర్ నారికేల (18వ)ఇరుముడి కార్యక్రమానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ దైవచింతనను అలవర్చుకోవాలని, అయ్యప్ప మాల ధారణతో భక్తితో పాటు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీల అమలు దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, అర్హులైన వారందరికీ ఆరు గ్యారెంటీలు అందే విధంగా తమ వంతు కృషి చేస్తామన్నారు. పాలకుర్తి సమగ్ర అభివృద్ధికి పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి త్వరితగతిన అభివృద్ధి అయ్యే విధంగా చొరవ చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-మహబూబాబాద్

స్వామీ వివేకానంద యువతకు స్ఫూర్తి అని మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు అధ్యక్షతన స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడారు. వివేకానంద ఆశయాల కోసం యువత కలిసి నడవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గుగులోత్ రాములు నాయక్, ఓబీసీ స్టేట్ కోఆర్డినేటర్ పింద్రాల రాందాసు, కదిరే సురేందర్, ఎడ్ల వేణు, నరేష్ పాల్గొన్నారు.



పుస్తకావిష్కరణ విజయవంతం చేయాలి

నవతెలంగాణ-పాలకుర్తి

జ్ఞానపుష్పం పుస్తకావిష్కరణ సభను విజయవంతం చేయాలని సోమనాథ కళా పీఠం అధ్యక్షులు డాక్టర్ రాపోలు సత్యనారాయణ కోరారు. ప్రముఖ రచయిత నక్క సురేష్ రాసిన జ్ఞానపుష్పం కవితా సంపుటి పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో బ్యానర్‌తో ప్రదర్శన నిర్వహించి వాల్ పోస్టర్లను బ్రోచర్లను రచయిత సురేష్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాపోలు సత్యనారాయణ మాట్లాడుతూ నేడు (శనివారం) జనగామలోని కామాక్షి ఫంక్షన్ హాల్‌లో ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. కవిత్వం అంటే నిరంతర జ్వలితమని, కదిలే కాల గమనాన్ని మదిలో మదిలే కన్నీటి సంద్రాన్ని వర్ణించేది కవిత్వమని తెలిపారు. నక్క సురేష్ కలం నుంచి జాలువారిన 'జ్ఞాన పుష్పం'లో సమాజాన్ని మేల్కొల్పే కవితలు ఉన్నాయని తెలిపారు. ఈ కవిత సంపుటి ఆవిష్కరణకు ప్రజాకవి జయరాజు, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, కేంద్ర సాహిత్య యువ పురస్కార గ్రహీత పసునూరి రవీందర్ లు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా వాగ్గేయకారుడు సాంబరాజు యాదగిరి, బహుజన కులాల ఐక్యవేదిక వ్యవస్థాపకుడు గుమ్మడిరాజుల సాంబయ్య, స్థానికులు దుంపల సంపత్, రాపోలు వేణు, మేరుగు మధుసూదన్, ఎడవెల్లి సోము, జిలుకర రాజు తదితరులు పాల్గొన్నారు.




వాగ్దేవి కాన్సెప్ట్ స్కూల్‌లో సంక్రాంతి వేడుకలు

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలోని వాగ్దేవి కాన్సెప్ట్ స్కూల్ నందు రంగోలి, సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిన్నాల కట్టయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కట్టయ్య మాట్లాడుతూ ఈ పండుగను ముఖ్యంగా ఆంధ్ర ప్రాంతంలో మొదటి రోజు భోగి, రెండవ రోజు సంక్రాతి, మూడవ రోజును కనుమగా మూడు రోజులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారని, రైతులకు పంటలన్నీ చేతికి వచ్చిన తర్వాత వచ్చే మొదటి పండుగ అని కొత్తగా పెళ్లయిన నూతన వధూవరులను వారి తల్లిదండ్రులు ఈ పండుగకు ఆహ్వానించడం ఎక్కడెక్కడో దూర ప్రాంతాల్లో ఉన్నటువంటి కుటుంబ సభ్యులంతా ఒక చోటికి విచ్చేసి ఎంతో సంతోషంగా సంబరంగా సాంప్రదాయ బద్ధంగా ఈ సంక్రాంతిని జరుపుకోవడం సంక్రాంతి పండుగ యొక్క ప్రాముఖ్యత అని వివరించారు. ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులంతా సాంప్రదాయ దుస్తుల్లో పాఠశాలకు వచ్చారని విద్యార్థినుల మాతృమూర్తిలకు ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులు అందజేసినట్లు వారు తెలిపారు.

వివేకానందుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

- మెప్మా పీడీ హర్షవర్ధన్



నవతెలంగాణ-జనగామ

అపర జ్ఞాని స్వామి వివేకానంద జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని మెప్మా పిడి హర్షవర్ధన్ అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ గర్ల్స్ కళాశాలలో ప్రిన్సిపల్ మంజుల అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్‌తో పాటు లెక్చరర్స్, విధ్యార్థినీ, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి : కలెక్టర్





నవతెలంగాణ-మహబూబాబాద్

పార్లమెంట్ ఎన్నికలకు అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసిలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో రాబోయే పార్లమెంట్ ఎన్నికలపై సంబంధిత అధికారులతో లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్ టొప్పో, రెవెన్యూ అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికలకు సిబ్బందికి కేటాయించబోయే విధులను నిర్వర్తించుటకు అధికారులు అవగాహన పొందాలన్నారు. ఎన్నికలను నిర్వహించే పోలింగ్ సిబ్బంది సిపిఓ, ఈవీఎంలు నిర్వహణ అదనపు కలెక్టర్ డేవిడ్, ఈవీఎంల అవగాహన కార్యక్రమాలను డిఆర్‌డిఓ సన్యాసయ్య చేపట్టాలన్నారు. ఎన్నికల పోలింగ్ నిర్వహణకు చేపట్టబోయే శిక్షణ కార్యక్రమాల నిర్వహణను ఉద్యాన శాఖ అధికారి సూర్యనారాయణకు కేటాయించాలని కలెక్టర్ సూచించారు. అలాగే ఎన్నికల వ్యయ ఖర్చులను జిల్లా సహకార శాఖ అధికారి ఖుర్షీద్ నిర్వహించాలన్నారు. అసెంబ్లీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించినట్లే పార్లమెంటు ఎన్నికలు కూడా అదే స్ఫూర్తితో చేపట్టాలన్నారు. పోస్టల్ బ్యాలెట్, పిడబ్ల్యూడి హెూమ్ ఓటింగ్ కార్యక్రమాలను పటిష్టంగా చేపట్టాలన్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ పురస్కరించుకొని 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పిస్తూ మృతి చెందిన ఓటర్లను కూడా తొలగించేందుకు ఆధారాలను సేకరించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఉద్యాన శాఖ అధికారి సూర్యనారాయణ, ఎన్నికల శిక్షణ తరగతుల మాస్టరు ట్రైనీలు ప్రవీణ్, రాము, ఎన్నికల విభాగం తహసీల్దార్ పవన్, రమణి సిబ్బంది రంజిత్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల పనులు వేగవంతంగా చేపట్టాలి

మెడికల్ కళాశాల పనులు వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసిలోని కలెక్టర్ ఛాంబర్‌లో రోడ్లు భవనాల శాఖ అధికారులతో మెడికల్ కళాశాల, కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నిర్మాణ పనులను కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 510 కోట్లతో 30 ఎకరాలలో చేపట్టిన మెడికల్ కళాశాల పనులు వేగవంతంగా ఉండాలన్నారు. మెడికల్ కళాశాలతో పాటుగా చేపట్టిన బాలురు బాలికల వసతి గృహాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనులు నాణ్యతతో కూడి ఉండాలని పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. అనంతరం అధికారులతో కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో చేపట్టబోయే వాకింగ్ ట్రాక్ గార్డెన్ వంటి నిర్మాణ పనులను ఉద్యాన శాఖ అధికారి సూర్యనారాయణతో కలిసి సందర్శించి పరిశీలించారు. జిల్లా అటవీ శాఖ అధికారి సలహాలు సూచనలు తీసుకోవాలని సూచించారు. పనుల్లో జాప్యం తగదని వేగవంతంగా ఉండాలని అధికారులకు తెలిపారు. కలెక్టర్ వెంట రోడ్లు భవనాల శాఖ అధికారి తానేశ్వర్ ఐడిఓసి డిఈ రాజేందర్, మెడికల్ కళాశాల డిఈ శ్యాంసింగ్ ఉద్యాన శాఖ అధికారి సూర్యనారాయణ తదితరులు ఉన్నారు.

టిఎస్ యూటీఎఫ్ డైరీ ఆవిష్కరణ

టిఎస్ యూటీఎఫ్ ముద్రించిన డైరీ, క్యాలెండర్ మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ శుక్రవారం మానుకోట కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ టిఎస్ యూటీఎఫ్ డైరీ, అధ్యాపక దర్శిని ఉద్యోగ, ఉపాధ్యాయులకు చాలా ఉపయోగకరంగా ఉందన్నారు. జిల్లా విద్యలో సమగ్రాభివృద్ధి చెందాలని పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించడానికి టిఎస్ యూటీఎఫ్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎ.మురళీకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కె యాకూబ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.స్వప్న, జిల్లా కార్యదర్శులు నామ వెంకటేశ్వర్లు,డి.హుస్సేన్,పి.మంజుల, ఎం.మంజుల, బి.హరినాయక్, మండలాల బాధ్యులు కె.శ్రీనివాస్, ఎం.ప్రవీణ్, కె.ప్రసాద్, జి.బాలు, ఎం.కుమార్, యు.శ్రీనివాస్, నిజామియా, రాంజీ, రాజయ్య రాంజ, వీరభద్రం పాల్గొన్నారు.

విద్యలో ఉత్తమ ఫలితాలపై పురోగతి సాధించాలి

విద్య వ్యవస్థను పటిష్టపరిచేందుకు విద్యాశాఖ అధికారులు ప్రణాళికబద్ధంగా ముందుకు పోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం ఐడిఓసిలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యాశాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులతో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్ టొప్పోతో కలిసి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యలో నిరంతర ప్రగతి కనిపించాలని ఆ తీరుగా శాఖ అధికారులు అంకితభావంతో పనిచేయాలన్నారు. రాష్ట్రస్థాయిలో విద్యలో ప్రగతి సాధిస్తున్న జిల్లాను ఆదర్శంగా తీసుకోవాలని సంబంధిత జిల్లా అధికారులతో ఉత్తమ ఫలితాల కొరకు సలుపుతున్న కృషిని తెలుసుకోవాలన్నారు. గురుకులం విద్యాలయాలలో ఉత్తమ ఫలితాలు మరింత పెంచాలన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో వసతుల కల్పనకు కూడా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారి రామారావు ఇంటర్ విద్యాశాఖ అధికారి సత్యనారాయణ ఇతర విద్యాశాఖ అధికారులు అప్పారావు శ్రీరాములు విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

వర్గపోరు సమంజసం కాదు



నవతెలంగాణ-బయ్యారం

కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు ప్రదర్శిస్తూ కొంత మందిదే కాంగ్రెస్ పార్టీ అనే విధంగా వారి స్వలాభం కోసం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కంబాల ముసలయ్య పార్టీని వాడుకోవడం జరుగుతుందని ఆదివాసి కాంగ్రెస్ జిల్లా వైస్ చైర్మన్ బానోతు రాము నాయక్, జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. గత పది సంవత్సరాలుగా మండలంలో కాంగ్రెస్ పార్టీ వర్గ పోరు చేస్తున్న విషయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారితోపాటు, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కొండపల్లి వీరలక్ష్మి, మండల ప్రచార కార్యదర్శి, ఎంపీటీసీ భానోత్ మోహన్ జీ,ఎంపీటీసీ భూక్యలక్ష్మి సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో అహర్నిశలు కష్టపడే సీనియర్ కార్యకర్తలకు మండలాధ్యక్ష పదవి ఇవ్వాలన్నారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఏకధోరణితో వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. సనప సోమేశ్‌ను ఎంపీపీగా చేయమని పార్టీ ఎమ్మెల్యే ఆదేశించి నప్పుడు మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను కూర్చోపెట్టి మాట్లాడవలసిన అవసరం లేదా..? ఎమ్మెల్యే ఎలక్షన్‌లో పాత కాంగ్రెస్ కొత్త కాంగ్రెస్ కలిసికట్టుగా పనిచేసినప్పుడు అందులో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి లేడా..? ఆయన మండలం మొత్తం ఎలా తిరిగి ప్రచారం చేశారో తెలియదా..? ఆ రోజు వర్గపోరు సృష్టించి నిజమైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ద్రోహం చేయడం లేదా..? పది సంవత్సరాల తర్వాత పార్టీ అధికారంలో వస్తే వచ్చిన అందరిని కూర్చోపెట్టి అంతర్గతంగా మాట్లాడవలసిన విషయాలు ఎవరికీ చెప్పకుండా ప్రెస్ మీట్ ఏ విధంగా ఏర్పాటు చేస్తామని ప్రశ్నించారు. పార్టీలో వ్యక్తి లేనప్పుడు లేని వ్యక్తి మన పార్టీ ఎంపీపీ విషయంలో ఏ విధంగా అతని సహకారం తీసుకోవాల్సి వచ్చింది కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్న నిజమైన కార్యకర్తలు నీ వ్యవహార శైలి వల్ల ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. నీ పైన పార్టీ జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎన్నికల చైర్మన్ మహేష్ కుమార్ గౌడ్ ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భూక్య లక్ష్మి, తిరుమల శైలజా ప్రభాకర్‌రెడ్డి, ఏనుగుల అన్నపూర్ణ రాకేష్, సర్పంచులు భానోత్ నీలమ్మ రాము నాయక్, లక్ష్మీ సుధాకర్ నాయక్, గుగులోతు రాజు, పద్మామిక్యా నాయక్, కుంజా కిరణ్, అనసూర్య సమ్మయ్య, సొసైటీ డైరెక్టర్లు తిరుమల ప్రభాకర్ రెడ్డి, చాగర్లమూడి భాస్కరరావు, వేల్పుల శ్రీనివాస్, ఉపసర్పంచ్లు తొట్టి కృష్ణ, వీరబోయిన కవితా సంపత్, మాజీ ఎంపిటిసి గుగులోతు మంగీలాల్, మాజీ సర్పంచులు లాకావత్ వెంకన్న, కోడి అరుణ్, పార్వతి, వార్డు మెంబర్ విక్రమ్ నాయక్, మంగీలాల్, నాయకులు రేఖ ఉప్పలయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ చేయూత

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

వెంకటాపురం గ్రామంలో సర్పంచ్ శీలం లింగన్న గౌడ్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కొండ ఉప్పమ్మ కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందచేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బొలగాని మల్లేష్, గాదగాని రాంబాబు, కొండ రవి, కొండ యాకన్న, తునికి విష్ణు తదితరులు పాల్గొన్నారు.





షూటింగ్ బాల్ క్రీడలో రాణించాలి

- అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మంగళపల్లి శ్రీనివాస్

నవతెలంగాణ-తొర్రూరు

షూటింగ్ బాల్ క్రీడలో రాణించేందుకు కృషి చేయాలని షూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మంగళపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఏపీలోని విజయవాడలో జరిగే సౌత్ జోన్ నేషనల్ షూటింగ్ బాల్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల దశలోనే ఆటలపై ఆసక్తి పెంచుకోవాలని, ఆయా క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ కీర్తిని సంపాదించిన క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో మంచి క్రీడాకారులుగా ఎదగాలని సూచించారు. క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు చేస్తున్న కృషికి ప్రైవేటు రంగం, సామాజికవేత్తలు, ప్రముఖ క్రీడాకారులు తమవంతు బాధ్యతను నిర్వర్తించాలన్నారు. షూటింగ్ బాల్ క్రీడలో రాణిస్తే విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఉంటుందని తెలిపారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉద్యోగాలు సాధించేందుకు క్రీడాకోట అందుబాటులో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిటీ మాల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెరుపల్లి ఐలయ్య, ఏసిఎస్ డైరెక్టర్ కల్వకొలను జనార్ధన్ రాజు, భూ పోరాట సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ గణపురం సోమయ్య, ముసాజిత్, మునిరుద్దీన్, మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి స్వాధీనం - నిందితుడి అరెస్ట్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండల కేంద్రంలో తాటికొండ క్రాస్ రోడ్డు వద్ద రూ. 35వేల విలువ గల సుమారు కేజీన్నర గంజాయి, నిందితుడిని పట్టుకున్న ఘటన శుక్రవారం జరిగింది. సీఐ సట్ల రాజు తెలిపిన వివరాల ప్రకారం నమ్మదగిన సమాచారంతో మండలంలోని తాటికొండ క్రాస్ రోడ్డు వద్ద ఎస్సై నాగరాజు, పోలీస్ సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు. ఈక్రమంలో తాటికొండ గ్రామానికి చెందిన గుమ్ముల పవన్ పట్టుబడ్డారు.నయాబ్ తహసీల్దార్ జయ చందర్ ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించి, సుమారు 1.5 కిలోలు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించనున్నట్లు సీఐ వివరించారు. ఎవరైనా ప్రభుత్వ నిషేధిత గంజాయిని సాగు చేసిన, సేవించిన, సరఫరా చేసిన శాఖ పరంగా చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.



కాంగ్రెస్ ఎస్సీ సెల్ గ్రామాధ్యక్షులుగా రమేష్

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని కాచికల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షునిగా ఈడపాక రమేష్‌ను నియమించినట్లు కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు జిల్లా యాకయ్య తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక వి శ్రాంతి భవనంలో వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షుడు బాలాజీ నా యక్, తొర్రూరు మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జిలకర యాలాద్రితో కలిసి శుక్రవా రం నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కొన్ని ఏళ్ల నుండి కృషి చేస్తున్నందుకు ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడిగా ఈడపాక రమేష్ నియమిస్తున్నట్లు తెలిపారు.రమేష్ మా ట్లాడుతూ నా నియమకానికి సహకరించిన కాచికల్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇట్టే దేవేందర్ రెడ్డిచ మండల, జిల్లా, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కా ర్యక్రమంలో రాజు, శ్రీను, రమేష్, సంజీవ, గాదె అజయ్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మాధవరెడ్డిని కలిసిన యట్టి వెంకన్న

నవతెలంగాణ-గూడూరు

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నుండి మహబూబాబాద్ పార్లమెంట్ టికెట్ ఆశిస్తున్న యట్టి వెంకన్న మర్యాదపూర్వకంగా నర్సంపేటలో కలిసి సన్మానించి బోకే అందజేశారు. మహబూబాబాద్ పార్లమెంటు నుండి కాంగ్రెస్ తరఫున టికెట్ ఆశిస్తున్నట్లు తమకు మద్దతు తెలిపాలని ఎమ్మెల్యే మాధవరెడ్డిని కోరారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రేగ వెంకటేశ్వర్లు, తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు ఈసం సుధాకర్, పడిగే నాగేశ్వరరావు, బొల్లి సారయ్య, కానాపురం కాంగ్రెస్ మండల నాయకులు గట్టి సారంగపాణి, పెనక ప్రశాంత్ పాల్గొన్నారు.



జాతరకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

నవతెలంగాణ-గూడూరు

మండలంలో బోల్లపల్లి, ఏపూరు గ్రామ శివారులో జరిగే సమ్మక్క సారలమ్మ గబ్బిలాల మడుగు జాతరకు మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళీ నాయక్‌ను జాతర నిర్వాహకులు ఆహ్వానించారు. శుక్రవారం మహబూబాబాద్ క్యాంపు కార్యాలయంలో కలిసిన నిర్వాహకులు జాతరకు రావాలని కోరారు. జాతర కోసం పలు సౌకర్యాలు కావాలని కోరగా వెంటనే ఎమ్మెల్యే బోల్లేపల్లి గ్రామం నుండి సమ్మక్క సారలమ్మ గద్దెల వద్దకు రోడ్డు మరమ్మతులు కొరకు నిధులు కోరగా 5 లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ అధ్యక్షుడు అర్రేం వీరాస్వామి, పూజారి కమిటీ అధ్యక్షుడు కోటెం కృష్ణ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు చిట్టి వెంకటేశ్వర్లు, ఏర గట్టుమల్లు,భూపాల్, రమేష్, భద్రయ్య, చెంద్రయ్య, అశోక్, వీరాస్వామి, నాగయ్య, గోపాల్, లక్ష్మీ, శ్రీను, చెంద్రు పాల్గొన్నారు.

ముత్తయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-నెల్లికుదురు

గ్రామపంచాయతీ పరిధిలో ఈసంపల్లి ముత్తయ్య మృతి చెందగా శుక్రవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికుల యూనియన్ తరపున అందించినట్లు గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ మండలాధ్యక్షుడు మారబోయిన శ్రీనివాస్, కార్యదర్శి బొల్లం ఎల్లయ్య, సిఐటియు మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు తెలిపారు. ఆ కుటుంబాన్ని ఆదుకు నేందుకు ప్రతీ ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండలాధ్యక్షులు మారుబోయిన శ్రీనివాస్, కార్యదర్శి బొల్లం ఎల్లయ్య, మండల నాయకులు పాషా, వెంకన్న, రామ్, కోటి, బానోతు వెంకన్న, హెచ్. వెంకన్న, ఇసంపల్లి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు ఐక్యమత్యానికి దోహదం : సీఐ



నవతెలంగాణ-పాలకుర్తి

క్రీడలు ఐక్యమత్యంతో పాటు శారీర దారుణ్యానికి దోహదపడతాయని పాలకుర్తి సీఐ దేవనపల్లి విశ్వేశ్వర్ అన్నారు. యువ చైతన్య యూత్ పదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని యూత్ అధ్యక్షుడు ఎడవెల్లి సోమేశ్వర్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో గల ఉన్నత పాఠశాలలో పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, ఎస్సై తాళ్ల శ్రీకాంత్, మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్, ఎంపిటిసి కమ్మగాని పుష్పలీల నాగన్నతో కలిసి వివేకానంద జయంతి సందర్భంగా వివేకానంద చిత్రపటానికి పూల మాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఉమ్మడి జిల్లా కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ విశ్వేశ్వర్ మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య, అర్చక ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ డివిఆర్ శర్మ నాయకులు కమ్మగాని నాగన్న, కరుణాకర్ రెడ్డి, సోమనర్సయ్య, పరమేశ్వర్, నిర్వాహకులు చిట్యాల రఘుతో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

అంబట్‌పల్లి పీహెచ్‌సీని సిబ్బంది సందర్శన

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్, పలిమెల సంయుక్త మండలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పలిమెలలోని అంబట్‌పల్లి పీహెచ్‌సీని శుక్రవారం డాక్టర్ పూనెం రామారావు ఆధ్వర్యంలో సిబ్బంది సందర్శించారు. డ్రై డే-ఫ్రైడే కార్య క్రమం చేపట్టారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో అపరిశుభ్ర నీటిని తొలగించారు. వీధుల్లో నీరు నిల్వకుండా చూసుకోవాలని ప్రజలకు సూచించారు. దోమల ద్వారా డెంగ్యూ, ఫైలేరియా వంటి జ్వరాలు ప్రభలుతాయని జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమలో ఆస్పత్రి సూపర్‌వైజర్ మసుక్ అలీ, హెల్త్ అసిస్టెంట్ సత్య నారాయణ, ల్యాబ్ టెక్నీషియన్ చంద్ర మొహన్, ఏఎన్ఎంలు పద్మా దేవి, ఆశాలు పద్మ పాల్గొన్నారు.





బాల కార్మిక వ్యవస్థ సమాజ అభివృద్ధికి గొడ్డలిపెట్టు

- జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి జంగిలి ఓంకార్

నవతెలంగాణ - ములుగు

బాల కార్మిక వ్యవస్థ సమాజ అభివృద్ధికి గొడ్డలిపెట్టని బాలలను పనిలో పెట్టుకున్నా, బాలలకు పెండ్లిళ్లు చేసినా చర్యలు తప్పవని జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి జంగిలి ఓంకార్ అన్నారు. జిల్లా లోని మల్లంపల్లి గ్రామపంచాయతీ సమావేశ మందిరంలో శుక్రవారం గ్రామపంచాయతీ కార్యదర్శి పోలు రాజు అధ్యక్షతన మండలంలోని మెకానిక్,మహిళా సంఘాలు, తదితరులతో బాల కార్మిక చట్టాలు, బాలల హక్కులు, బాలలపై లైంగిక వేధింపులపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఓంకార్ హాజరై మాట్లాడారు. బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహించడమంటే బాలల హక్కులను హరించడమేనని అన్నారు. బడి బయటి బాలలను బాలకార్మికులుగానే పరిగణిస్తామని అన్నారు. వారి హక్కులను కాపాడేందుకు కృషి చేయాలని అన్నారు. అనంతరం సీఎల్పీఓ సంజీవ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణకు, బాలలపై లైంగిక వేధింపులను అరికట్టడానికి రూపొందించిన చట్టాల గురించి వివరించారు. మండలం లో ఈ నెలలో ఆపరేషన్ స్మైల్ - ఎక్స్ నిర్వహిస్తామన్నారు. అనంతరం మల్లంపల్లి ఐసీడీఎస్ సెక్టార్ సూపర్వైజర్ ఖమ్రున్నీష మాట్లాడుతూ మండలంలోబాల్యవివాహాలు ముఖ్యంగా ప్రేమ వివాహాలు ఎక్కువగా జరగడం వల్ల వాటిని పిఓసిఎస్ఓ కేసులుగా గుర్తిన్నామని అన్నారు. అనంతరం డిసిపియు కౌన్సిలర్ టి సంధ్య మాట్లాడుతూ..బాల బాధితులుంటే టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1098కు సమాచారంఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పోలు రాజు, కారోబార్ వి రమేష్, సిడబ్ల్యూఓ సంధ్య, సీసీఐ కౌన్సిలర్ రాణి, పోలీస్ సిబ్బంది మమత, ఆటో మొబైల్స్ శ్రీకాంత్, రాజిరెడ్డి, ట్రాక్టర్, బైక్ మెకానిక్ సంఘాల నాయకులు రాజేష్, శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్లు వినోద, మల్లికాంబ, రమ్య, సుజాత, ఆశ వర్కర్ సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

రుద్రారంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాలతో మండలంలోని రుద్రారం గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు భోగే మల్లయ్య ఆధ్వర్యంలో బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు,బాలికలు వేసిన రంగుల ముగ్గులు పలువురిని ఆకట్టుకున్నాయి. పోటీల్లో గెలుపొందిన ప్రథమ ఎస్ సుప్రియ, ద్వితీయ నవ్య,తతీయ బి.శిరీశా లకు చీరలు,ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వారికి ప్లేట్స్ బహుమతులు అందజేసినట్టు నిర్వాహకులు మల్లయ్య తెలిపారు.

మహాదేవపూర్ జూనియర్ కళాశాలలో

నవతెలంగాణ-మహాదేవపూర్



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎన్ఎస్ఎస్ పిఓ రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం మహాదేవపూర్ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రిన్సి పాల్ నరసయ్య సమక్షంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల న్యాయ నిర్ణయితలుగా కళాశాల అధ్యాపకురాలు సరిత, సంధ్య, శ్వేత,రమ,నాగలక్ష్మి వ్యవహరించారు. గెలుపొందిన విద్యార్థులకు కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి బహుమతులు అందజేశారు. మహాదేవపూర్ ఎస్సై రాజ్ కుమార్, అధ్యాపకులు ప్రసాద్, విజయరామారావు, లైబ్రేరియన్ సమ్మయ్య,సదాశివ్, సదానందం, రమేష్ బోధనేతర సిబ్బంది లక్ష్మణ్, రాజయ్య పాల్గొన్నారు.

వనదేవతలను దర్శించుకున్న 'ఈసం నారాయణ'

నవతెలంగాణ -తాడ్వాయి



మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతలను శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఈసం నారాయణ సకుటుంబ, సపరివారంతో దర్శించుకున్నా రు. ఆదివాసి సంప్రదాయాల ప్రకారం పూజారులు ఎండోమెంట్ అధికారులు డోలు వాయిద్యాలతో స్వాగతం పలికారు. సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలకు ప్రత్యేక మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ నారాయణ మాట్లాడుతూ... మేడారం జాతరకు తొందరగా పాలకమండలిని ఏర్పాటు చేస్తే పనులు సకాలంలో జరుగుతాయ న్నారు. వనదేవతల జాతర, ఆదివాసి సంప్రదాయాలు ప్రకారం ఘనంగా నిర్వ హించాలని కోరారు. రూ.కోటి50లక్షల పైచిలుకు వచ్చే సందర్శకులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. వారి సౌకర్యార్థం స్థానిక అవసరాలైన తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్యంతోపాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



జనవరి 26న భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా అధి కారులతో సమావేశమై ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రం లో భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను అంబేద్కర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించేందు కు గ్రౌండ్‌ను, డయాస్‌ను పోలిస్, రెవెన్యూ, సిం గరేణి అధికారులు సిద్ధం చేయాలని అన్నారు. ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రజలకు సీటింగ్ అరెంజ్ మెంట్లు, ప్రొటోకాల్ ప్రకారం చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారిని, అర్బన్ తహసీల్దార్‌ను ఆదేశిం చారు. వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలు జరు గుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన శకటలాలు స్టాళ్లను, ఫొటో ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించేందుకు వీలుగా వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన ప్రగతి సందేశాన్ని తయారు చేయాలని జిల్లా పౌర సంబంధాల అధికారిని ఆదేశించారు. వేడుకల సందర్భంగా గ్రౌండ్ కు వచ్చు ప్రజలకు, విద్యార్థిణి,విద్యార్థులకు తాగునీటికి వాటర్ బాటల్స్ సమకూర్చాలని మున్సి పల్ అధికారులను ఆదేశించారు. కరోనా దృష్ట్యా పోలిస్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రతి ఒక్కరికి థర్మల్ స్క్రీనింగ్ చేయాలని, శానిటైజర్లు ఏర్పాటు చేయా లని, మాస్కులు అందుబాటులో ఉంచాలని, అన్నారు. మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని డీఎం హెచ్ఓను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడు కల్లో జాతీయ భావం పెంపొందెలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్‌సీసీ పరేడ్‌కు అవకాశం కల్పించాలని సూచిం చారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, ఉద్యోగులకు ప్ర శంసా పత్రాలు ప్రదానం చేయుటకు ఇంత వరకు ప్రశంస పత్రములు పొందని ఉత్తమ సేవలందించిన అర్హులైన ఉద్యోగులను ఎంపిక చేసి జనవరి 20 లోగా ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్‌ప్రసాద్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అదనపు ఎస్పీ నరేష్ నాయక్, ఆర్‌డిఓ రమాదేవి, ఏఓ మహేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

గణపురం మండలాన్ని అభివృద్ధి చేసుకుందాం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-గణపురం





పార్టీలకతీతంగా గణపురం మండలాన్ని అన్ని విధాలా సమిష్టి కృషితో పనిచేసి అభివృద్ధి చేసుకుందామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కావటి రజితరవిందర్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని మాట్లాడారు. అధికారులు మండల సర్వసభ్య సమావేశాలకు రాకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల సమావేశానికి హాజరుకాని అధికారులు మనకెందుకు అన్నారు మూడు నెలలకోసారి జరిగే మండల సమావేశానికి జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రతి జిల్లా అధికారి హాజరయ్యేలా చూడాలన్నారు. వారు హాజరు అయితేనే గ్రామాలు అభివృద్ధి జరుగుతాయన్నారు.వచ్చే మండల సమావేశానికి తప్పకుండా జిల్లా అధికారులు వచ్చేలా చూడాలన్నారు. గత ఐదు నెలల కిందట కురిసిన భారీ వర్షాలతో దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు చేయాలని ఎలక్ట్రిసిటీ ఏఈ వెంకటరమణకు సూచించారు. మండలంలో చెరువులు, కుంటలు అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గాంధీనగర్ గ్రామంలో ఇంటి స్థలాలకు జీవో 58, 59 జీవో ప్రకారం పట్టాలు ఇవ్వాలన్నారు. గాంధీనగర్ గుట్టలో ప్రభుత్వ భూమిలో ఇండస్ట్రీస్ కోసం కొంత కేటాయించగా కొంతమంది ఆక్రమించుకున్నారని, దాన్ని రద్దు చేసి ఆ గుట్ట మీద జిల్లా ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని మండల సభ తీర్మానం చేసింది. నగరంపల్లి గ్రామంలోని సుద్ధకుంటను ఓసీ-3లో పోగా, అట్టి ప్యాకేజి ని కొంత మంది బినామీలు దోచుకున్నారని అన్నారు. అ సొమ్మును మొత్తం రికవరీ చేసి నిజమైన లబ్ధిదారులకు అందేలా చూడాలని తీర్మానం చేశారు. గణపురం మండలంలో మరుగుదొడ్ల స్కామ్ జరిగిందని, ఆ లిస్ట్ మొత్తం ఇవ్వాలని ఎంపీడీవోకు సూచించారు. వారం రోజుల్లో లిస్టు అందిస్తానని చెప్పారు. అన్ని గ్రామాలల్లో కొత్త పెన్షన్లు ఎంపిక చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులను అందిస్తామని అన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన నిరుపేదలకు అందేలా అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో 100 పడకల ఆస్పత్రిలో సిటీ స్కానింగ్, ఎమ్మారై స్కానింగ్ త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు.

డీసీసీ బ్యాంకును వినియోగించుకోవాలి

రైతులు డీసీసీ బ్యాంకును సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వరంగల్ డీసీసీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు ఆధ్వర్యంలో నూతన బ్యాంకును ప్రారంభించి ఎమ్మెల్యే మాట్లాడారు. డీసీసీ బ్యాంకు కోసం వారం రోజుల్లో ప్రభుత్వ భూమిని కేటాయిస్తానన్నారు. బ్యాంకు అధికారులు రిప్రజెంటేషన్ ఇవ్వాలన్నారు. డీసీసీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు మాట్లాడుతూ.. ప్రస్తుతం 18 బ్యాంకులు నడుస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం చెల్పూర్ సొసైటీ ఈ పరిధిలోకి వస్తుందని గణపు రం సొసైటీ కూడా ఈ పరిధిలోకి వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు.

ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంట జెడ్పీటీసీ గండ్ర పద్మసత్యనారాయణరావు, వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, ఎంపీడీఎఓ అరుంధతి, తహసీల్దార్ మురళిధర్‌రావు, ఎంపీపీ కావటి రజిత రవీందం, వైస్ ఎంపీపీ అశోక్, సర్పంచులు పొట్ల నగేష్, ఎంపీటీసీ శివ శంకర్‌గౌడ్, సొసైటీ చైర్మన్‌లు గండ్ర సత్యనారాయణరెడ్డి, పోరెడ్డి పూర్ణచంద్ర రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు, డీసీసీ బ్యాంక్ మేనేజర్. రాజేష్ గౌడ్ పాలకవర్గ సభ్యులు ఉన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా...



రేగొండ : భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం గోరి కొత్తపల్లి, రేగొండ మండలంలోని జగ్గయ్యపేట నాగూర్లపల్లి, గ్రామాలలో ఇటీవల నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించారు. అనంతరం గూడేపల్లి గ్రామంలో కల్చరల్ హాల్ కాంపౌండ్ వాల్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... భూపాలపల్లి జిల్లాలో ఇసుక బొగ్గుతో వచ్చిన ఆదాయంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. కొంత కాలం క్రితం కురిసిన భారీ వర్షాలకు రేగొండ, ఘనపురం, చిట్యాల టేకుమట్ల మండలాల్లో చాలా గ్రామాలు దెబ్బతిన్నాయని, చెరువులు కుంటలు తెగిపోయాయని అన్నారు. గ్రామాల్లో రోడ్లను అభివృద్ధి చేస్తానని త్వరలోనే చెరువులో, కుంట కట్టలను మరమ్మత్తులకు టెండర్లు చేపిస్తానని అన్నారు. వచ్చే వర్షాకాలం సీజన్ వరకు చెరువుల పనులన్నీ పూర్తి చేయిస్తానని అన్నారు. జగ్గయ్యపేట గ్రామపంచాయతీ ఆవరణలో సిసి ఏర్పాటు కోసం రూ.10లక్షలు మంజూరు చేస్తున్నట్లు హామీ ఇచ్చారు. ప్రహరీ నిర్మాణానికి కూడా అధికారులతో మాట్లాడి నిధులు కేటాయిస్తానని అన్నారు. పరకాల నుండి రేపాకకు వెళ్లే రహదారికి మరమ్మత్తులు చేపిస్తానని హామీ ఇచ్చారు. డీబీఎం 38 కాల్వ ద్వారా చెరువుల్లో, కుంటల్లో నీటిని నింపుతానని అన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బందుల గురిచేయొద్దని, అవినీతికి పాల్పడి రైతులను మోసం చేస్తే వ్యాపారులపై, కొనుగోలు కేంద్రాల యజమానులపై, మిల్లర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆరు గ్యారంటీలను పక్క అమలు చేస్తామని అన్నారు. జగ్గయ్యపేట, నాగూర్లపల్లి, గూడేపల్లి సర్పంచులు పాత పెల్లి సంతోష్, కుంట తిరుపతి, లింగంపల్లి ప్రసాదరావు, ఎంపీటీసీలు దుగ్యాల సునీత రాజేశ్వరరావు, ఎర్రబెల్లి రవీందర్ రావు, ఎంపీపీ పున్నం లక్ష్మి, డీపీఓ ఆశలత, మండల స్పెషల్ ఆఫీసార్ సామ్యూల్, ఎంపీడీవో సురేందర్, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దిలీప్ కుమార్, పంచాయతీ రాజ్ ఏఈ సతీష్, ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత నాయినేని సంపత్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్ప కాయల నరసయ్య, లీగల్ సెల్ జిల్లా నాయకులు బొట్ల తామస్, నాయకులు పుల్లూరి బాబురావు, పొన్నగంటి బ్రహ్మం, ఓడ్డల రాజు, పత్తి ప్రభాకర్, సూరం వీరేందర్, పట్టెం శంకర్,బోయిన్ వినోద్, బండారి దేవేందర్, లెంకలపల్లి రవి , మహిపాల్, కొలెపాక సాంబయ్య వావిలాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.



పోషన్ అభియాన్‌ను పకడ్బందీగా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

పోషన్ అభియాన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అంగన్‌వాడీ సూపర్వైజర్లు, పంచాయితీరాజ్ ఇంజినీర్లు,సంభందిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా లోని అంగన్‌వాడీల్లో లోటుపాట్ల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పోషన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్ణీత సమయానికి అంగన్‌వాడీల్లో చేపట్టిన మరమ్మతుల పనులను పూర్తి చేయాలన్నారు. జిల్లా లోని అన్ని అంగన్‌వాడీ భవనాలకు మరమ్మతులు చేయాలన్నారు. విద్యుత్ సదుపాయం, వాటర్ ఫిల్టర్‌లు,పిల్లలకు కావాలసిన ఆట వస్తువులు, ఎల్ఈడి టీవీలు ఏర్పాటు చేయాలన్నారు. అంగన్‌వాడీ సెంటర్ల అవసరాల గురించి తెలుసుకొని పంచాయతీరాజ్ అధికారులు అంచానాలు తయారు చేస్తే నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. కొన్ని గ్రామాలలో అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను ఆ గ్రామం లోని ప్రభుత్వ పాటశాలలో అదనంగా ఉన్న తరగతి గదులలో ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇప్పటికే కొన్ని అంగన్వాడీ కేంద్రాలలో పండ్లు, కూరగాయల పెంపకం చేపట్టారని, ఇంకా కొన్ని అంగన్వాడీ కేంద్రాలలో గార్డెన్లు ఏర్పాటు చేసి పండ్లు కూరగాయల పెంపకం చేపట్టి వాటిని అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కె వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, డీడబ్ల్యూఓ నాగేశ్వర్‌రావు, డీఈఓ రామ్ కుమార్, ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు,ఎంపీడీఓలు, సీడీపీఓలు పాల్గొన్నారు.



నారుమళ్ళను వ్యవసాయ అధికారుల పరిశీలన

నవతెలంగాణ - ములుగు

యాసంగి సీజన్ ఆరంభ మైనందున వ్యవసాయ అధికారులు శుక్రవారం క్షేత్రస్థా యిలో పలుగ్రామాలను పర్యటించి రైతులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. పొలాల్లో నారుమళ్ల, విత్తన శుద్ధి చేయడం ద్వారా పలు కీటకాలు, తెగుళ్ల మొదలైన చీడపీడలు ఆశించకుండా ఉండేందుకు 1కిలో విత్తనానికి 3 గ్రాముల కార్బన్డిజైమ్‌తో కలిపి 24గంటలు నానబెట్టి నారుమడిలో ఆకు తినే పురుగు, ఉల్లికోడు మొదలైనవి ఆశించకుండా, కలుపు నివారణకు ఎకరకు భూటాక్లోరో1.5మిల్లి 1ఒక లీటరు నీటితో కలిపి విత్తిన 7లేదా 8వ రోజునారు మడిలో నీరు తొలగించి పిచికారీ చేయాలన్నారు. చలి ప్రభావం నుండి నారు మడిని కాపాడు కోవడానికి సాయంత్రం నీటిని తీసి వేసి పగటి పూట వెచ్చటి నీటిని పారించాలన్నారు. జింకు లోపం వల్ల ఆకులపై తుప్పు మచ్చలు ఏర్పడితే జింక సల్ఫేట్‌ను ఒక లీటరు నీటికి 2గ్రాముల చొప్పున పిచికారీ చేయాలన్నారు. విత్తిన 10 రోజులకు కార్బో ఫ్యూరాన్ 3జి గుళికలు అరగుంట నారు మడికి 150 గ్రాముల చొప్పున చల్లాలన్నారు. లేదంటే మోనో క్రోటోపాస్ 1.6మిల్లీ మందును లీటరు నీటికీ కలిపి పిచికారి చేయాలన్నారు. అగ్గితెగులు ఉంటే 0.5గ్రాముల ట్రైసో క్లోజోల్, లేదా 2.5మిల్లీ కాస్టో మైసిన్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ, వ్యవసాయ అధికారి కే శ్రీ పాల్, మండల వ్యవసాయ అధికారిని ఎం కళ్యాణి, వ్యవసాయ విస్తరణాధికారి వై జీవన్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



'కళాశాల'లో యాంటీ డ్రగ్ కమిటీ ఏర్పాటు

నవతెలంగాణ-మహాదేవపూర్

మత్తు పదార్థాల నివారణకు ప్రభుత్వం తీసుకునే చర్యలలో భాగంగా మహాదేవపూర్ జూనియర్ కళాశాలలో కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం యాంటీ డ్రగ్ కమిటీ ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్‌తో కలిసి డీఎస్పీ మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు యువత బానిసలు కావద్దని అన్నారు. ఎవరైనా గంజాయి అమ్మినట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించి డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు తోడ్పడాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు, కళాశాల సిబ్బంది, మహదేవపూర్ ఎస్సై, ఎస్ రాజకుమార్, కాటారం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ వరి సాగు అరికట్టాలి

కోట కాలువ ఆయకట్టు రైతులు

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలో లక్నవరం చెరువు కింద రంగాపురం కాలువ ప్రాంతంలో సాగు చేస్తున్న వరి అక్రమ సాగును అరికట్టాలని కోట కాలువ ఆయకట్టు రైతులు కోరారు. శుక్రవారం వారు విలేకర్లతో మాట్లాడారు. ఈ సంవత్సరం రొటేషన్ పద్ధతిలో భాగంగా కోట కాలువ ఆయకట్టును ప్రభుత్వం నీటిపారుదల శాఖ అధికారులు ప్రకటించినట్టు తెలిపారు. కానీ, రంగాపురం పొడవునా రైతులు అక్రమంగా వరి సాగు చేస్తున్నారని, దీనివల్ల కోట కాలువ ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందక రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. లక్నవరం చెరువులో నీటి లెవెల్ తక్కువగా ఉందని, ఈసారి మేడారం జాతర ఉన్నందున జాతరకు నీటిని విడుదల చేయాల్సి ఉంటుందని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అదనంగా సాగు చేస్తే రోటేషన్ లో సాగు చేసే రైతులకు నీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితులు తలెత్తుతాయని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి అక్రమ సాగును నివారించాలని కోరారు. రంగాపురం కోటకాల్వలకు రూ.39 లక్షలు మంజూరైనా సంబంధిత గుత్తేదారు ఇప్పటివరకు పనులను ప్రారంభించకుండా ఆలస్యం చేస్తున్నారని అన్నారు. అధికారుల అండదండలతోనే గుత్తేదారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుత పరిస్థితుల్లో నీటిని విడుదల చేసిన కోటకాల్వకు వచ్చే పరిస్థితులు లేవని బైపరిగేషన్ ప్రాంతంలో కాలువ పూర్తిగా ధ్వంసమై ఉన్నదని, సంబంధిత గుత్తేదారు స్పందించి తాత్కాలిక మరమ్మతులైనా చేపట్టాలని కోరారు. జనవరి 18 నీటిని విడుదల చేస్తామన్న నీటిపారుదల శాఖ అధికారులు ఇప్పటివరకు అందుకు అవసరమైన చర్యలను చేపట్టకపోవడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. అధికారులు కాలువలను పర్యవేక్షిస్తూ సకాలంలో సాగుకు అవసరమైన నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

పంటల సాగులో రసాయన మందులు తగ్గించాలి

- స్పైసెస్ బోర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ విజిస్నా

నవతెలంగాణ-మల్హర్‌రావు

పంటల సాగులో రసాయనక మందులు తగ్గించి సేంద్రియ ఎరువుల వాడాలని స్పైసేస్ బోర్డు అసిస్టెంట్ డైరెక్టర్ విజిస్నా, వ్యవసాయ రిటైర్డ్ శాస్త్రవేత్త ఉపేందర్ రెడ్డి రైతులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన తాడిచెర్లలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు అధ్యక్షతన మండలం లోని ఆయా గ్రామాల రైతులతో మిర్చి,పసుపు నాణ్యత అభివృద్ధికి 2024-25 రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సేంద్రియ ఎరువుల వాడకంతో పంటల దిగుబడితోపాటు మానవాళి ఆరోగ్యానికి మేలు అన్నారు. వ్యవసాయ భూముల్లో శాశ్వతంగా ఒకే పంట వేయకుండా పంటమార్పిడి వ్యవసాయం చేస్తే పంటల దిగుబడితోపాటు రోగనిరోధకశక్తి పెరుగుతుందన్నారు. భూముల్లో పోషకాలు, ఖనిజ లవణాలు పెంచేందుకు పంట మధ్య కాలంలో జనుము,పచ్చిరొట్టె వేయాలన్నారు. మిర్చితోపాటు పసుపు,మొక్కజొన్న,జొన్న తోపాటు సుగంధ ద్రవ్యాల పంటలను సైతం పండించాలని సూచించారు. ఇష్టారాజ్యంగా రైతులు ఎరువులు వాడవద్దని లేదంటే భూములు దెబ్బతిని భవిష్యత్ లో పనికి రాకుండా పోతాయని అన్నారు. హార్టీ కల్చర్,వ్యవసాయ,వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలతో రైతులు పంటలు సాగు పై ఎరువులు వాడాలని సూచించారు. మండలంలో మిర్చి తోటలు పెట్టిన రైతులు ఏటా అప్పుల పాలవడం తప్పా దిగుబడులు లేవని అన్నారు. వరి వేసిన రైతులకే మేలు జరుగుతుందని ఎంపీపీ అభిప్రాయం తెలిపారు. రైతులు సంయుక్తంగా ముందుకు వెళుతూ ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీలు పొందుతూ, వ్యవసాయ అధికారుల సలహాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుంకరి సత్తయ్య, ఏఈఓ దుర్గాప్రసాద్, సింగిల్ విండో డైరెక్టర్ ఇప్ప మొండయ్య, హార్టీ కల్చర్ అదికారులు,రైతులు పాల్గొన్నారు.



బొమ్మాపూర్ క్రాస్ రోడ్ వద్ద వాహన తనిఖీలు



నవతెలంగాణ-మహాదేవ్‌పూర్

మహాదేవ్ పూర్ మండల పరిధి బొమ్మాపూర్ క్రాస్ రోడ్ వద్ద శుక్రవారం మహాదేవపూర్ ఎస్సై ఎన్ రాజకుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహిం చారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనదారులకు చలానా విధించారు, వాహనదారులు తప్పనిసరిగా వాహన ధృవపత్రాలు కలిగి ఉండాలని, విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ ధనుంజయ్, కిషన్, చంద్రమోహన్, అనంత్, హోంగార్డులు మట్టి బాబు, స్వామి, సీఆర్పీఎఫ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ ఆశయ సాధన కోసం పాటుపడాలి

- ములుగు సీఐ మేకల రంజిత్ కుమార్

నవతెలంగాణ - ములుగు

అంబేద్కర్ ఆశయ సాధన కోసం యువత నడుం బిగించాలని ములుగు సర్కిల్ ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్ పిలుపునిచ్చారు. ములుగు జిల్లా కేంద్రం పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ములుగు సర్కిల్ ఇన్స్పెక్టర్ సిఐ రంజిత్, ములుగు ఎస్సై వెంకటేశ్వర్లు, వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు ఆధ్వర్యంలో పుస్తక ఆవిష్కరణ చేయడం జరిగింది. ములుగు సర్కిల్ ఇన్స్పెక్టర్ సిఐ రంజిత్ ముఖ్య అతిథిగా హాజరై పుస్తక ఆవిష్కరణ చేశారు. అనంతరం సీఐ మాట్లాడుతూ నేటి యువత విద్యార్థులు అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిగమించాలని కోరారు. నేటి సమాజంలో యువకులు, విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కావద్దని ఆయన సూచించారు. భారత రాజ్యాంగం విలువలు అంబేద్కర్ త్యాగాలను, అంబేద్కర్ జీవిత చరిత్ర తెలుసుకొని తోటి వారికి సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బొజ్జ తారకం ట్రస్ట్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను సాంబయ్య అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను పంపిణీ చేయడం పట్ల జన్ను సాంబయ్యను అభినందించడం జరిగినది. ఇలాంటి మహనీయుల గొప్ప పుస్తకాలను మరిన్ని విద్యార్థులకు యువతకు ఉచితంగా పంపిణీ చేయాలని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బోడ రాములు టిఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి, కుర్రి దినకర్ ఆర్టీసీ జేఏసీ ఉద్యోగ సంఘ నాయకులు, మహ్మద్ పాషా, కాకి రవిపాల్, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని

నవతెలంగాణ - ములుగు

యువత స్వామీ వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మహర్షి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జాతీయ యువజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్, వాలంటీర్లు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు, జిల్లా విద్యాశాఖ సిబ్బంది సమక్షంలో చేపట్టిన కార్యక్రమంలో పాణిని మాట్లాడారు. దేశ సంస్కృతి సాంప్రదాయాలను, ప్రపంచ దేశాలకు చాటిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అన్నారు. వివేకానంద జీవిత చరిత్రను చదవాలని, తద్వారా దేశాన్ని అన్ని రంగాల్లో మొదటి స్థానంలో నిలబెట్టగలుగుతారని అన్నారు. సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు బద్దం సుదర్శన్ రెడ్డి, అర్షం రాజు, రమాదేవి, సాంబయ్య, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, మహర్షి కళాశాల ప్రిన్సిపల్ పిచ్చిరెడ్డి,ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ యుగేందర్, ఏటూరునాగారం డిగ్రీ కళాశాల సీనియర్ లెక్చరర్ ధన్ సింగ్, డిసిఇబి సహాయ కార్యదర్శి విక్రమ్ రాజ్, ఉపాధ్యాయులు హమీద్, నరేష్, ప్రవీణ్, పాల్గొన్నారు.

తాడిచెర్ల కళాశాలలో...

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంటర్ విద్యాధికారి తాడిచెర్ల కళాశాల ప్రిన్సిపల్ దేవరాజు ఆదేశాల మేరకు శుక్రవారం జాతీయ యువజన దినోత్సవ వేడుకలు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వివేకానందుడి చిత్రపటానికి అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అధ్యాపకులు మాట్లాడుతూ... యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రవీణ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రవీందర్, అధ్యాపకులు నరేందర్, వెంకట్ రెడ్డి, కరుణాకర్, స్వరూప రాణి, నరేష్, రమేష్, రవి, జైపాల్, ఉమామహేశ్వరి, కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



మహాదేవపూర్ జూనియర్ కళాశాలలో ...

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ నర్సయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడారు. దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహోన్నత మూర్తి వివేకానంద అని, ఆయన అడుగుజాడల్లో నడుచుకోవాలని అన్నారు. అధ్యాపకులు ప్రసాద్, సరిత, విజయ రామారావు, లైబ్రేరియన్ సమ్మయ్య, సదాశివ్, సదానందం, సంధ్య, శ్వేత, రమ నాగలక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రమేష్ బోధ నేతర సిబ్బంది లక్ష్మణ్ రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

అందరికీ స్ఫూర్తి దాత స్వామి వివేకానంద

నవతెలంగాణ -మహాముత్తారం

అందరికీ స్ఫూర్తి దాత స్వామి వివేకానంద అని రక్షణ సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షురాలు లింగం మల్ల రమాదేవి అన్నారు. శుక్రవారం మహాముత్తారం మండల కేంద్రంలోని రక్షణ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం లింగమల్ల రమాదేవి మాట్లాడుతూ... యువజన చైతన్యమే లక్ష్యంగా యువత భాగస్వామ్యాన్ని దేశ అభివృద్ధికి బాటలు వేసేలా భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను దేశ విదేశాల్లో చాటి చెప్పిన మహాణీయుడు వివేకానంద అన్నారు.

ప్రపంచ యువతకు దిక్సూచి స్వామి వివేకానంద

నవతెలంగాణ -మహాముత్తారం

ప్రపంచ యువతకు దిక్సూచి స్వామి వివేకానంద అని మండల పరిషత్ అధ్యక్షులు రత్నం సుభద్ర, జిల్లా ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు లింగమల్ల శారద, ఎంపీడీఓ పెద్ది అంజనేయులు, నీతీ ఆయోగ్ జిల్లా టీం లీడర్ సారాకౌషల్, సర్పంచ్‌లు, యంపీటీసీలు, మండల వ్యవసాయ శాఖ అధికారి కే సతీష్, ఏపీఎం రామకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివేకానందను ఆదర్శంగా తీసుకుని భవిష్యత్‌లో బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ఆస్పిరేషనర్ బ్లాక్ ప్రోగ్రాం ద్వారా వెనుక బడిన ప్రాంతాల అభివద్ధికి తీసుకోవాలసిన చర్యల గురించి అవగాహన కల్పించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ-చిట్యాల

యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులు, యువకులు వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. బీజేపీ జిల్లా నాయకులు కామెడీ నారాయణ రెడ్డి, మందల మొగిలి, గుండ సురేష్, మండల ఉపాధ్యక్షులు గజనాల రవీందర్, సీనియర్ నాయకులు బుర్ర మహేష్, శ్రీహరి,బీజేవైఎం మండల అధ్యక్షుడు మైదం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ యువక కేంద్రం ఆధ్వర్యంలో...

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో నెహ్రూ యువక కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ రాణి బాయ్, జెడ్పిటిసి గుడాల అరుణ, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని మాట్లాడారు. స్వామి వివేకానంద జీవితం సమాజానికి ఆదర్శమని అన్నారు. నెహ్రూ యూత్ అధ్యక్షులు ప్రభాకర్, యూత్ నాయకులు పాల్గొన్నారు

ఏబీవీపీ ఆధ్వర్యంలో...

మహాదేవపూర్ మండల కేంద్రంలో ఏబీవీపీ. ఆధ్వర్యంలో శుక్రవారం స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. నగర కార్యదర్శి పేట సాయి పాల్గొని మాట్లాడారు.స్వామి వివేకానంద జీవితం సమాజానికి ఆదర్శమని అన్నారు. సంజయ్, మనోజ్ , సాయిరాం ,ప్రకాష్, సురేష్, వినయ్ పాల్గొన్నారు

అదేతంతూ... తీరుమార్చుకోని అధికారులు

- సర్వసభ్య సమావేశంలో అధికారుల తీరుపై ప్రజాప్రతినిధుల అసహనం !

నవతెలంగాణ-వెంకటాపురం

ప్రతి..సమావేశానికి అదేతంతూ... సర్వసభ్య సమావేశం జరపడం .. ఆ సమావేశానికి పూర్తి స్థాయిలో అధికారులు హాజరు కాకపోవడంతో ప్రజా ప్రతినిధులు అసహనం వ్యక్తం చేస్తుండటం పరిపాటిగా మారింది. మూడునెలలకు ఒక సారి ప్రజా ప్రతినిధులు, అధికారులు మండలంలో జరుగుతున్న అభివృద్ధి పథకాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మార్గాల కోసం ఏర్పాటు చేసుకునే మండల పరిషత్ సమీక్షా సమావేశానికి పూర్తిస్థాయిలో అధికారులు హాజరు కాకా పోవడం, హాజరైన వారు సైతం క్రింది స్థాయి సిబ్బంది హాజరు కాకా పోవడం వారి వద్ద పూర్తి స్థాయి సమాచారం లేకపోవడం ..అధికారులు



సమావేశానికి హాజరుకాలేదని ప్రజా ప్రతినిధులు అధికారులపై అసహనం వ్యక్తం చేయడం పరిపాటిగా మారిపోయింది. ఈసారైనా సర్వసభ్య సమావేశానికి హాజరు కానీ అధికారులపై ములుగు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. శుక్రవారం మండల పరిషత్, కార్యాలయంలో ఎంపీపీ చెరుకూరి సతీష్ కుమార్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరు కావటం లేదని వారిపై చర్యలకు తీర్మానం చేయాలని సభ్యులు డిమాండ్ చేశారు. మండలంలోని రైతుల వేదికల్లో రైతులకు పంటల సాగు, సస్యరక్షణ చర్యలు పై వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన సదస్సులను నిర్వహించాలని జెడ్పీటీసీ పాయం రమణ అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉడటం లేదని ఇప్పటికైన రైతులకు అందుబాటులో ఉండాలని అన్నారు. మండలంలో మిషన్ భగీరథ పైప్లాన్ లీకేజీలు, పైప్లాన్ మరమ్మత్తులు చేయట్లేదని, దీంతో తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహంవ్యక్తం చేశారు. అధికారులు పైప్‌లైన్ మరమ్మత్తులు చేసేలా చర్యలు చేపట్టాలని అన్నారు. అంగన్‌వాడీ ప్రజెక్టు పరిధి 66 హెల్పర్ పోస్టులు ఖాలీగా ఉన్నాయని త్వరలోనే వాటి భర్తీ చేస్తామని సీడీపీవో శిరీష తెలిపారు.

తూతూ మంత్రంగా మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-ఎటూరునాగారం ఐటీడీఏ

ఏటూరునాగారం మండల కేంద్రంలో శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా సాగింది. ఎంపీపీ అంతటి విజయ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరగగా అగ్రికల్చర్ అధికారి వేణు తమ శాఖ ద్వారా చేపడుతున్న పనులను వివరించారు. రైతులు ఏ పంట సాగు చేస్తున్నారని సర్వే చేపట్టామన్నారు.బ రొయ్యూర్ పీహెచ్‌సీ కింద 21456 మంది జనాబా ఉందని, వారిలో వ్యాధికి గురైన వారికి డెంగ్యూ, టైఫాయిడ్‌ను పరీక్షలు చేసి వైద్య చికిత్సలు అందజేసినట్లు వైద్యాధికారి సుమలత తెలిపారు. ఇటీవల పత్రికలో వచ్చిన సబ్ సెంటర్ నిర్మాణం పనులను సదరు కాంట్రాక్టర్‌తో చేయించి అందుబాటులోకి తెస్తామన్నారు. మహిళలకు స్కానింగ్ చేస్తున్నారా వారికి ఎలాంటి చికిత్సలు ఇస్తున్నారని జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ ప్రశ్నించారు. టీఐఎఫ్ఏ స్కానింగ్‌లు చేస్తున్న వైద్యురాలు తెలిపారు. ఏటూరునాగారం స్మశాన వాటికి విద్యుత్ సరఫరా అందించాలని స్థానిక సర్పంచ్ ఈసం రామ్మూర్తి ఏఈ అశోక్‌కు కోరారు. దానికి



సంబంధించిన నగదును గ్రామ పంచాయతీ ద్వారా చెల్లిస్తే విద్యుత్ లైన్‌లు వేస్తామని ఏఈ తెలిపారు. విద్యుత్ సబ్‌స్టేషన్ మెయింటనెన్స్ సరిగా లేదని, తరుచూ కరెంటు పోతుందని పాలకమండలి సభ్యులు ప్రశ్నించారు. ప్రస్తుతం ఎలిశెట్టిపల్లి, రామన్నగూడెం ప్రాంతాల్లో మరమ్మతులు జరుగుతున్నాయని, సబ్ స్టేషన్ పనులు కూడా అవుతున్నాయని ఏఈ తెలిపారు. గృహజ్యోతి పథకంపై ఏదైనా సమాచారం ఉందా సర్పంచ్ ప్రశ్నించగా తమకు ఎలాంటి ఉత్తర్వులు రాలేదని ఏఈ తెలిపారు. పంచాయతీరాజ్ కింద మంజూరు అయిన సీసీ రోడ్ల నిర్మాణం తదితర అభివద్ధి పనులు చేపడుతున్నట్లు పీఆర్ ఏఈఈ భిక్షపతి తెలిపారు. మిషన్ భగీరథ కింద ఉన్న పైపులైన్ల లీకేజీలు ఉన్నాయని, కొన్ని చోట్ల రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చలేదని పాలకసభ్యులు ప్రశ్నించగా ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మోహన్ పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద 8163 జాబ్‌కార్డులు ఉండా అందులో 5555 మంది జాబ్‌కార్డులు అక్టివేట్‌లో ఉన్నాయని ఈజీఎస్ ఏపీఓ చరణ్‌రాజ్ తెలిపారు. పండ్ల తోటలు, ఇతర మొక్కల పెంపకం జరుగుతుందన్నారు. మేకల షెడ్డుకు ఈజీఎస్ ద్వారా రూ.1.60లక్షలు ఇవ్వడం జరుగుతుందని, జాబ్ కార్డు ఉన్నవారు తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. చెల్పాక అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్‌కు ప్రమోషన్ ఇవ్వడం వల్ల ఆయా లేకుండా ఉండడం వల్ల సరిగా పౌష్టికాహారం అందడం లేదని చెల్పాక ఎంపీటీసీ కోట నర్సింహులు సీడీపీఓ హేమలతను ప్రశ్నించారు. సూపర్‌వైజర్ ద్వారా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని సీడీపీఓ తెలిపారు. అనంతరం ఎంపీడీఓ కుమార్ మాట్లాడుతూ సభ్యులు చెప్పిన సమస్యలను అధికారుల ద్వారా పరిష్కరించే విధంగా చూస్తామన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి, ఎంపీటీసీలు లక్ష్మినారాయణ, గుడ్ల శ్రీలత, అల్లి సుమలత, కుమ్మరి స్వప్న, మండల కోఆప్షన్ సభ్యుడు ఖలీల్, అధికారులు పాల్గొన్నారు.

మహా జాతర పనులు సకాలంలో పూర్తి చేయాలి

- ఏటూర్‌నాగారం ఐటీడీఏ పీఓ అంకిత్

నవతెలంగాణ -తాడ్వాయి

వచ్చే నెల ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు జరుగు మేడారం మహా జాతరకు భక్తుల సౌకర్యార్థం జరిగే అభివృద్ధి పనులు సకాలంలో నాణ్యతగా పూర్తి చేయాలని ఏటూర్‌నాగారం ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. శుక్రవారం వివిధ శాఖ ఇంజినీరింగ్ అధికారులు, స్పెషల్ డ్యూటీ పోలిస్ ఆఫీసర్ అశోక్‌తో కలిసి మేడారం, నార్లాపూర్ పరిసర ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జంపన్నవాగు స్నాన ఘట్టాలలో ఏర్పాటు చేసిన బ్యాటరీ ఆఫ్ ట్యాప్‌లను పరిశీలించి, ఎన్ని బ్యాటరీల కుళాయిలు ప్లాన్ చేశారు, ఎన్ని పూర్తయ్యాయి, నీటి సరఫరా ఏర్పాట్లు, బావుల్లో మోటార్లు బిగించడం తదితర అంశాలను ఇరిగేషన్ ఇంజినీర్లను అడిగి తెలుసుకున్నారు. సంక్రాంతి సెలవుల్లో యాత్రికుల రద్దీ ఉంటుందని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా రెండు వంతెనల వద్ద బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్‌కు నీటి సరఫరాకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఇరిగేషన్ ఇంజనీర్లను ఆదేశించారు. కల్వపల్లి రోడ్డు వైపు ఇటుకలతో నిర్మించిన తాత్కాలిక మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించి, నీటి సరఫరా వనరులు,



క్లీనింగ్ ఏర్పాట్లపై గ్రామీణ నీటి సరఫరా ఇంజినీర్లను అడిగి మరుగుదొడ్లకు నీటి సరఫరా, మరుగుదొడ్ల శుభ్రపరిచే ఏర్పాట్లపై తగు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నార్లాపూర్ ప్రాంతంలో ప్రతిపాదిత పార్కింగ్ స్థలాలను పరిశీలించి భూయజమానులతో మాట్లాడారు. పార్కింగ్ స్థలాల కోసం వారి భూములను వినియోగించుకునేలా భూమిని ఒప్పించేందుకు రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ అధికారులు స్థానిక సర్పంచ్‌లతో సమన్వయం చేసుకోవాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పంచాయతీరాజ్‌ను ఆదేశించారు. వెంటనే అన్ని పార్కింగ్ స్థలాలను చదును చేయాలన్నారు. పార్కింగ్ ప్లేస్ పక్కనే తాగునీటి సౌకర్యం ప్రవేశ ద్వారం కాకుండా ఒక పక్కకు తాగునీటి సౌకర్యం కల్పించాలని స్పెషల్ డ్యూటీ పోలిస్ డిపార్ట్‌మెంట్ అధికారి ఇంజ



నీర్లను అభ్యర్థించారు. చిలుకలగుట్ట ప్రాంతంగుడి నుంచి చిలుకలగుట్ట వైపు తాగునీటి అవసరాల కోసం ట్యాప్‌ల ఏర్పాటును పరిశీలించారు. పార్కింగ్ స్థలాలు, ఆర్టీసీ బస్టాండ్, జంపన్నవాగు నుంచి దేవాలయం వైపు వరకు తక్షణమే బ్యాటరీ ఆఫ్ ట్యాప్‌ల ఏర్పాటును వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వసంతరావు, స్టాటిస్టికల్ ఆఫీసర్ రాజ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పంచాయత్ రాజ్ అజయ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రూరల్ వాటర్ సప్లై సుభాష్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు గ్రామీణ నీటి సరఫరా సతీష్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఇరిగేషన్ డిఇ ఎగ్గడి సదయ్య, పాటు పస్రా సిఐ శంకర్, స్థానిక ఎస్సై శ్రీకాంత్, అసిస్టెంట్ ఇంజనీర్లు ఉన్నారు.



గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం నూతన క్యాలెండర్ -2024 ఆవిష్కరణ

నవతెలంగాణ -తాడ్వాయి

గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొక్కెర రమేష్ మేడారంలోని గద్దెల ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొక్కెర రమేష్ మాట్లాడుతూ సర్వీస్ లో ఉన్నటువంటి ఉపాధ్యాయులకు ప్రత్యేకమైన టెట్ నిర్వహించి ప్రమోషన్ ఇచ్చే విధంగా కషి చేసింది అన్నారు. ఉపాధ్యాయులకు ట్రాన్స్ఫర్మర్లు నిర్వహించాలని అన్నారు. జీవో 317 బాధితులకు న్యాయం చేయాలని అన్నారు. ఏ కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు పిఆర్సి, డిఏలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జబ్బ రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎట్టి సారయ్య, మండల అధ్యక్షులు పున్నం చందర్, కోమటిపల్లి ప్రధానోపాధ్యాయులు వాసం సారంగపాణి, రాష్ట్ర కార్యదర్శి మధ్యల అంజయ్య, సంఘం సభ్యులు రేగ కిరణ్ కుమార్ పొదెం మల్లికార్జున్ తదితరు ఉపాధ్యాయ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీఐ క్యాలెండర్-2024 ఆవిష్కరణ

నవతెలంగాణ-మహాముత్తారం

సమాచార హక్కు చట్టాన్ని ఆయుధంగా వాడుకుంటూ, అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల నాయిబ్ తహసీల్దార్ సందీప్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సమాచార హక్కు చట్టం చట్టాన్ని ఆయుధంగా వినియోగించుకొని ప్రతి ఒక్కరూ అవినీతి నిర్మూలనకు నడుం బిగించాలన్నారు. అవినీతి అక్రమాలను ఎదుర్కొనేందుకు యువత, రైతులు, ప్రజలు సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకొని పేద ప్రజలకు న్యాయం చేసే విధంగా ముందుకు నడవాలని అన్నారు. ఈ చట్టాన్ని దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పాలనలో పారదర్శకత, అధికారుల్లో జవాబుదారితనం ఉండాలని సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక మల్హర్ మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ మల్హర్ మండల ఉపాధ్యక్షుడు చొప్పరి రాజయ్య, ప్రధాన కార్యదర్శి శేనిగల లక్ష్మన్,కార్యదర్శి బండి సుధాకర్,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై అప్రమత్తం

- సీఐ బండారి కుమార్

నవతెలంగాణ-వెంకటాపురం

పంచాయతీల్లో చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలపై అప్రమత్తంగా వ్యవహరించాలని సీఐ బండారి కుమార్ అన్నారు. స్థానిక పోలిస్టేషన్‌లో శుక్రవారం సర్పంచ్‌లతో సమీక్షా సమా వేశం నిర్వహించారు. అడవిజంతువు నుంచి రైతులు తమ పంటల రక్షణ కోసం కరెంటు కంచెలు ఏర్పాటు చేసుకోకుండా జాగ్రత్త వహించేలా అవగాహన కల్పించాలన్నారు. రైతు లు ఏర్పాటు చేసిన కరెంట్ కంచెను ప్రమాద వశాత్తూ తగిలి ములుగు జిల్లాలో రైతు మృతి చెందిన విషయాన్ని గుర్తు చేశారు.గ్రామాల్లో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి అన్నారు. గ్రామాల్లో నాటు సారా తయారీ, విక్రయాలు అరికట్టేందుకు సహకరించాలని కోరారు. గ్రామాల్లో యువత గంజాయి వంటి మత్తు మందులకు బానిసలు కాకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఊర్లు వెళ్లేవారు విలువైన వస్తువులు జాగ్రత్త పరుచుకోవాలి సూచించారు. కోడి పందాలు,పేకాట వంటి చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలపై నిఘా పెట్టామన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ప్రజాప్రతినిధులు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్సై ఆర్.అశోక్,18 గ్రామ పంచాయతీ ల సర్పంచ్ లు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు దుప్పట్లు, గిఫ్ట్ ప్యాకెట్లు పంపిణీ

నవతెలంగాణ -తాడ్వాయి



ములుగు జిల్లాలో గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ, ఖమ్మం వారు తాడ్వాయి మండలంలోని పగిడపురం, కౌశెట్టివాయి , నర్సాపూర్ పంబపూర్ పాత పంబపుర్, కాటాపూర్ దామరవాయి, కొత్తూరు మోట్ల గూడెం, బొంబాయి గూడెం, శ్రీరామ్‌నగర్ గ్రామాలలోనీ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరు పేద విద్యార్థిని విద్యార్థులకు, దుప్పట్లు, జంతికలు, పేస్ట్ లు, బ్రష్ లు, సబ్బులు, పెన్నులు, తినుబండారాలు, గిఫ్ట్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్వ చ్ఛంద సంస్థ ఏటూరు నాగారం ఇన్‌చార్జి కంతి ముత్తయ్య, ముర్రం రాజేష్, కంతి లక్ష్మణ రావు, పోరిసెట్టి ఆది శివ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు

డప్పు, చెప్పు వృత్తి దారులకు రూ.5 వేల పింఛన్ ఇవ్వాలి : ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ - ములుగు



తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం డప్పు, చెప్పు వత్తిదారులకు నెలకు 5 వేలు పెన్షన్ ఇవ్వాలని, పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు గడ్డం భద్రయ్య అన్నారు.శుక్రవారం ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ఆదేశాల మేరకు ములుగు మండలం భూపాల్ నగర్ గ్రామంలో జిల్లా అధ్యక్షుడు గడ్డం భద్రయ్య ఫిబ్రవరి 29న ఛలో హైదరాబాద్ పోరుగర్జన కరపత్రాన్ని ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డప్పు, చెప్పు వత్తి దారులకు నెలకు రూ.5 వేలు పెన్షన్ ఇవ్వాలని, పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. 29న హైదరాబాద్‌లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుర్రి వేణు, గ్రామ సలహాదారుడు దుప్పటి రవి, నాయకులు కుర్రి సాంబయ్య, దుప్పటి రాజమ్మ, పోషమ్మా, మమత, సంగీత, శైలజ తదితరులు పాల్గొన్నారు.



మల్లూరు హేమాచలం హుండీ లెక్కింపు

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మల్లూరు హేమాచల లక్ష్మీ నరసింహస్వామి దేవస్థాన ఆలయ హుండీని శుక్రవారం లెక్కించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ పరకాల డివిజన్ పరిశీలకుడు డి అనిల్ కుమార్ ఆలయ ఈఓ. సత్యనారాయణల పర్యవేక్షణలో అర్చక బృందం, ఆలయ సిబ్బంది, గ్రామ ప్రముఖులు 30.09.2023 నుండి 01.12.2024 వరకు సందర్శకులు సమర్పించిన వివిధ కానులను లెక్కించారు. గర్భాలయం, వేణుగోపాల స్వామి, పంచముకి ఆంజనేయస్వామి, దైత అమ్మవారు, చింతామణి, సత్యనారాయణ స్వామి ఆలయాల వద్ద ఏర్పాటు చేసిన తొమ్మిది హుండీల ద్వారా 7,14,437 రూపాయల ఆదాయం సమకూరినట్లు అనిల్ కుమార్, సత్యనారాయణలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాఘవాచార్యులు, రాజశేఖశర్మ, ఈశ్వర్ చంద్,మణుగూరు శ్రీవారి సేవాసమితి, శ్రీ నీల కంటేశ్వర స్వామి సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
7
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శనివారం | జనవరి 13, 2024 | www.navatelangana.com

మల్హర్‌లో ప్రజాపాలన దరఖాస్తుల కంప్యూటీకరణ పూర్తి

ఇంటింటా సర్వేకు సిద్ధం

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండలంలో ఆరు గ్యారంటీలకు దరఖాస్తుల కంప్యూటీకరణ వంద శాతం పూర్తియినట్లుగా తెలుస్తోంది. మండలంలోని 15 గ్రామాల నుంచి 9,357 దరఖాస్తులు వచ్చాయి. శుక్రవారం వరకు వందశాతం కంప్యూటీకరణ పూర్తి అయినట్లు ఎంపీడీఓ నరసింహమూర్తి తెలిపారు. ఆయుతే ఎక్కువ భూ సమస్యలు,రేషన్ కార్డులకు సంబంధించిన దరఖాస్తులు అందాయని అధికారులు చెబుతున్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలను అందించాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యం. కాగా డిసెంబర్ 28 నుంచి జనవరి 6వరకు దరఖాస్తుల స్వీకరణ పూర్తయింది.తరువాత డేటా ఎంట్రీ ప్రక్రియ తుది గడువు కంటే ముందుగానే పూర్తియింది. మండలంలో ప్రయివేటు, ప్రభుత్వ ఆపరేటర్లు 30 మంది పని చేసి త్వరిగతిన డేటా ఎంట్రీ పూర్తి చేసినట్లు తెలిసింది. త్వరలో ఇంటింటా సర్వేకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.



మేడారంలో అద్దెకు రూములు ప్రారంభం

నవతెలంగాణ- తాడ్వాయి



మేడారం మహా జాతర సందర్భంగా సందర్శకుల సౌకర్యార్థం మేడారంలో హరిత హెటల్ ఎదురుగా "మేడారం టెన్ట్ సిటీ" ఆధ్వర్యంలో సకల సౌకర్యాలతో టెంట్ రూమ్స్ అద్దెకు ఇస్తున్నట్లు పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, సమ్మక్క పూజారి కుక్కెర రమేష్ తెలిపారు. శుక్రవారం అద్దె రూములను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేడారం టెంట్ సిటీ నిర్వాహకులు మాట్లాడుతూ.. స్థానికంగా దొరికే రూముల కంటే అన్ని సౌకర్యాలతో టెంట్ రూమ్స్ అందిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో వనదేవతలను దర్శించుకోవడానికి వచ్చిన వారు స్వేద తీర్చుకోవడానికి అద్దె రూముల సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. వీటిని సందర్శకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : నాబార్డ్ ఏజీఎం రవి

నవతెలంగాణ-వాజేడు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జనసురక్ష బీమా పథకాలతో సహ అన్ని కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రవి తెలిపారు. శుక్రవారం వాజేడు మండలం చెరుకూరు, ధర్మవరం గ్రామపంచాయతీ వద్ద ఎస్బిఐ వాజేడు శాఖ ద్వారా విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమం నిర్వహించి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. వాజేడు ఎస్‌బిఐ మేనేజర్ మోహన్ నాయక్, నాబార్డ్ ఏజిఎం సుమారు 45 మంది పాల్గొన్నారు.



ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-తాడ్వాయి

ఆత్మ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దుర్గం రమణయ్య తండ్రి దుర్గం రామయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. ఆయన కుటుంబాన్ని శుక్రవారం గోవిందరావుపేట ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర సాంబ శివారెడ్డి, మహజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు పరామర్శించారు. రామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వనదేవతలను దర్శించుకున్న దుద్దిళ్ళ శ్రీనుబాబు

నవతెలంగాణ-మహదేవపూర్



తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతలను శుక్రవారం శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీనుబాబు దర్శించుకున్నారు. మంథని నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దుద్దిళ్ల శ్రీను బాబును అలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఆయన వెంట యూత్ నాయకులు ఉన్నారు.

కరీంనగర్ ఎంపీగా పోటీ చేయను

సోషల్ మీడియా ప్రచారంలో వాస్తవం లేదు శ్రీనుబాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

కరీంనగర్ ఎంపీగా తాను పోటీ చేస్తున్నట్లుగా ఇటీవల సోషల్ మీడియా, పలు దినపత్రికల్లో వస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని దానిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలంగాణ ఐటీ,పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన తండ్రి దుద్దిళ్ల శ్రీపాదరావు రాజకీయ వారసత్వాన్ని తన సోదరుడు దుద్దిళ్ల శ్రీధర్ బాబు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాజకీయాల్లో తన తండ్రి వారసత్వాన్ని తన సోదరుడు నిలబెడుతూ తనదైన రాజకీయ గుర్తింపును విజయవంతంగా రూపొందించుకున్నారన్నారు. తాను ప్రస్తుతం మంథని ప్రజలకు సేవలందించడంలో నిమగ్నమయ్యాయని, తన అన్నతో కలిసి పనిచేయడం అవకాశంగా బావిస్తున్నట్లు తెలిపారు.



విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర

నవతెలంగాణ-గణపురం

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఉద్దేశించిన విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్రను శుక్రవారం బస్వరాజుపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ మినిస్టరీ ఆఫ్ హెూమ్ అఫైర్స్ యోగేష్ మోహన్ దీక్షిత్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, పురుషోత్తం, సర్పంచ్ కుమారస్వామి, తాసిల్దార్ మురళీధర్ రావు ఎంపీడీవో అరుంధతి హజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని ప్రజలకు చేరవేసేలా చూడాలన్నారు.



ఆహ్లాదంతో ఆదమరిస్తే అంతే !

గాలిపటాలు ఎగరేసేటపుడు జాగ్రత్తలు తప్పనిసరి

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఏటా సంక్రాంతి పండగ సందర్భంగా ఎగురవేసే గాలి పటాల కారణంగా ఎక్కడో ఒకచోట విషాద ఘటనలు జరుగుతున్నాయి. పండగ ఆహ్లాదకర వాతావరణంలో అందరూ కలిసి సంతోషంగా జరుపుకోవాల్సి ఉండగా తెలిసి తెలియని వయస్సులో చిన్న పిల్లలు ప్రమాదాల బారిన పడుతున్నారు. పట్టణాల్లో మైదాన ప్రాంతాలు లేకపోవడంతో బహుళ అంతస్తుల భవనం పైకప్పుల నుంచి పతంగులు ఎగురవేస్తారు. పిట్ట గోడలు లేని పైకప్పుల అంచుల వద్ద పతంగులు ఎగురవేసే క్రమంలో అపాయాలు పొంచి ఉంటాయి.గాలిపటాలు విద్యుత్ స్తంభాలు, లైన్లపై,సెల్ ఫోన్ టవర్లపై పడిన సందర్భాల్లో వాటిని దక్కించుకునే ప్రయత్నంలో విద్యుత్ఘతానికి గురయ్యే అవకాశాలు ఉన్నాయి. దీనికి తోడుగా గాలిలో ఎగురుతున్న పతంగిని చూసుతు భవనం పైన కాలు జారిపడే అవకాశాలు ఉన్నాయి. పతంగిని ఎగురవేసేందుకు వినియోగించే నిషేధిత దారం ప్రమాదకరంగా మారుతోంది. ఎగురవేసే వారి చేతి వేళ్ళు తెగుతాయి.పైగా రహదారులపై వెళుతున్న వారి మెడకు బిగుసుకపోయే గొంతువద్ద గాయలయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రజలు పతంగులు ఎగరవేసేటపుడు తగు జాగ్రత్తలు పాటించాలని పలువురు పేర్కొంటున్నారు.



దుద్దిళ్ల శ్రీను బాబు పరామర్శ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజ బాపు మాతృమూర్తి కోట లక్ష్మి వర్ధంతి శుక్రవారం జరిగింది. శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు హజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే సూరారం గ్రామంలో గోడిసెల మనిష్ అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించారు. నల్లమాసుల గోపి,తుల రామకృష్ణయ్య మృతి చెందగా బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట పార్టీ సీనియర్ నాయకులు యూత్ నాయకులు, మైనార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

నేడు మంత్రి దుద్దిళ్ల పర్యటన

నవతెలంగాణ-మల్హర్‌రావు

నేడు శనివారం తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు మంత్రి సహచరుడు చంద్రశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలకు రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామ పంచాయతీ, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభోత్సవం, 9:30 నిమిషాలకు మంథని టౌన్‌లో గంగాపురి వద్ద నూతనంగా నిర్మించిన ఎస్ఆర్ సినిమా థియేటర్ ప్రారంభోత్సవం,10 గంటలకు మంథని టౌన్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ, జిల్లా కలెక్టర్ ఇతర అధికారులతో నియోజకవర్గ సమస్యలపై రివ్యూ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12 గంటలకు మంథని మండలం నాగారం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ, కమ్యూనిటీ హాల్, సిసి రోడ్డు ప్రారంభోత్సవం,మధ్యాహ్నం 1గంటకు కొయ్యూరు నుండి కాటారం మీదుగా మహదేవపూర్ వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విజయోత్సవ ర్యాలీలలో పాల్గొంటారని తెలిపారు.

నగర సంకీర్తన

నవతెలంగాణ-రేగొండ

విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో నగర సంకీర్తన కార్యక్రమాన్ని అయోధ్య తలంబ్రాలతో నిర్వహించారు. రేగొండ గడిపల్లి రావులపల్లి గ్రామాలలో వాడవాడల ఊరేగింపు నిర్వహించారు. అయోధ్య రామయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో తలంబ్రాలను పంపిణీ చేశారు. సర్పంచ్ ఏడు నూతల నిశిధర్ రెడ్డి, ఉపసర్పంచ్ గండి తిరుపతి, ఆర్ఎస్ఎస్ కార్యకర్త సామల సురేందర్‌రెడ్డి, పట్టాభి రామాలయ చైర్మన్ గన్ రెడ్డి లింగారెడ్డి, వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్ ఏనుగు లింగారెడ్డి, గౌడ కుల సంఘ పెద్దమనిషి మాడగాని శంకర్, వార్డు సభ్యులు తూర్పాటి మల్లేష్, ఏనుగు రవీందర్ గన్‌రెడ్డి రజినీకర్ రెడ్డి, గుమ్మడి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



గ్యాస్ కనెక్షన్ నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఫుడ్ సెక్యూరిటీ కార్డు ఉండి గ్యాస్ కనెక్షన్ ఇంతవరకు లేనివారు మండల కేంద్రమైన తాడిచెర్లలోని సుశ్రుత గ్యాస్ ఏజెన్సీలో ఉజ్వల పథకంలో గ్యాస్ కనెక్షన్ నమోదు చేసుకోవాలని ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు శుక్రవారం ఒకప్రకటనలో కోరారు. గ్యాస్ నమోదు కార్యక్రమం పూర్తిగా ఉచితంగా ఉంటుందన్నారు. నమోదుకు కుటుంబ యజమానుల(భార్యభర్తలు ఇద్దరివి) ఆధార్ కార్డులు,కుటుంబ యజమానుల ఫొటోలు,బ్యాంక్ అకౌంట్,ఫుడ్ సెక్యూరిటీ కార్డు తదితర పత్రాల జిరాక్స్ సమర్పించాలన్నారు. ఫుడ్ సెక్యూరిటీ కార్డు ఉండి ఇంతవరకు గ్యాస్ కనెక్షన్ తీసుకోని వారికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుందన్నారు.

రాములవారి తలంబ్రాల ఊరేగింపు

నవతెలంగాణ-రేగొండ

రేగొండ మండల కేంద్రంలో శుక్రవారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అయోధ్య రామయ్య ట్రస్టు ద్వారా రేగొండ గ్రామ ప్రజలకు అక్షింతలు సర్పంచ్ ఏడు నూతల నిశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. శువ్రకారం రేగొండ, రావులపల్లి గడిపల్లి గ్రామాలలో ఊరేగింపు చేపట్టి నగర సంకీర్తన చేపట్టారు. ఉపసర్పంచ్ గండి తిరుపతి, ఆర్ఎస్ఎస్ కార్యకర్త సామల సురేందర్ రెడ్డి, పట్టాభి రామాలయ చైర్మన్ గన్ రెడ్డి లింగారెడ్డి, వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్ ఏనుగు లింగారెడ్డి, రేణుక ఎల్లమ్మ ఆలయ కుల సంఘ పెద్దమనిషి మాడగాని శంకర్, వార్డు మెంబర్స్ తూర్పాటి మల్లేష్ ఏనుగు రవీందర్ గన్‌రెడ్డి రజనీకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శబరిమలకు అయ్యప్పలు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో శుక్రవారం అయ్యప్ప మాలధారణ భక్తులు ఇరుముడులను కట్టుకొని శబరిమలై తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం అయ్యప్ప శరణు ఘోషలతో మార్మోగిపోయింది. కరుణాకర్ గురుస్వామి చేతుల మీదుగా 12 మంది అయ్యప్ప మాలధారణ భక్తులు ఇరుముడులను కట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో మహ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మాలాధారణ భక్తుల కుటుంబ సభ్యులు వీడ్కోలు పలకగా ఊరేగింపుగా శబరిమలై తరలి వెళ్లారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్, కాళేశ్వరం సబ్‌స్టేషన్ పరిధిలో నేడు మరమ్మతుల కారణంగా ఉదయం 9:00గంటల నుండి 11:00గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ శ్రీకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ఘనంగా ఇరుముడి కార్యక్రమం

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని రామచంద్రాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దూదిమెట్ల మోహన్ రావు, జిన్నారపు భాస్కరరావు, సూర్ణపాక కృష్ణ, కల్తి ప్రకాష్ అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం అయ్యప్ప స్వామి ఆలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోలెబోయిన వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండలాధ్యక్షులు కంబాల ముసలయ్య, టౌన్ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ రెడ్డి, బోయిన లింగయ్య, నదునూరు లింగయ్య, మాలోత్ రమేష్, తొట్టి అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-పాలకుర్తి

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలో గల పంచగుళ్ళ వద్ద లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించామని లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ రాపాక విజయ్ తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సేవాభారతి, అంతర్జాతీయ ఆర్యవైశ్య సంఘం, సుధా టెక్నో స్కూల్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో చిన్నారులతో పాటు యువతులు, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా ఉప గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బిజ్జాల నవీన్ గుప్తా, పాలకుర్తి సీఐ దేవనపల్లి విశ్వేశ్వర్, మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావులు ముగ్గులను పరిశీలించి విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ



లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలతో పాటు సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలను ప్రోత్సహించేందుకు ముగ్గుల పోటీ నిర్వహించడం అభినందనీయమన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలో 70 సిమెంటు బెంచీలను అందజేశామని అందులో భాగంగానే పంచగుళ్ళ వద్ద భక్తుల సౌకర్యార్థం మూడు సిమెంటు బెంచీలను ఏర్పాటు చేశామని రాపాక విజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్‌లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ తరాల చంద్రబాబు, ఎంపీటీసీ కమ్మగాని పుష్పలీల నాగన్న, డాక్టర్ ఎం.బుచ్చిరెడ్డి, ఎస్సై తాళ్ల శ్రీకాంత్, గంగు కృష్ణమూర్తి, మాచర్ల పుల్లయ్య, జోన్ చైర్మన్ నంగునూరి రవీందర్ పాల్గొన్నారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

బావి భారత తరాలకు దిశానిర్దేశం చేసిన ఆదర్శనీయుడు యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద అని సర్పంచ్ విజయమనోహర్, ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పూర్వ విద్యార్థుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు వివేకానందపార్క్ పూర్వ విద్యార్థుల ఐక్యవేదిక కన్వీనర్ చెన్నూరు మల్లేశం అధ్యక్షతన గ్రామపంచాయతీ వద్ద నుండి స్వామి వివేకానంద పార్క్ వద్దకు యువ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. వీడీసీ అధ్యక్షులు వంగ మురళి నేతృత్వంలో గ్రామం నుండి పేరడీ నృత్యంలో ఉన్నత స్థాయికి ఎదుగుతున్న చిన్నారులకు షీల్డ్ శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కేమిడి వెంకటేశం, నీలం మోహన్, కేలపు లక్ష్మీనారాయణ, బెజ్జం ఆంజనేయులు చెన్నూరు లింగరాజు, ఇటుకల చందు పడిదే కిషన్, కుంటి నరసయ్య, మేడ శ్రీనివాస్, పూర్వ విద్యార్థుల ఐక్యవేదిక ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు ఎదునూరి నాగరాజు, పల్లపు కార్తీక్, బిట్ల శ్రీనివాస్, వంగ రాజు, ఓద్ధి ఆంజనేయులు సున్నం మల్లేశం,ఆకుల నాగరాజు, మహేశ్వరం నరసింహులు కేమిడి నాగరాజు, ఆకుల రవి, మేడ తిరుమలయ్య, బర్రె మల్లేశం, ఎర్ర గోకుల మధు, చల్ల భూపాల్ రెడ్డి, చల్ల మల్లారెడ్డి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : నేటి యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద అని సీఐ సట్ల రాజు అన్నారు. మండలంలోని శివునిపల్లి రైల్వే గేటు కూడలిలో శుక్రవారం వివేకానంద జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువతను గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూర్ల విష్ణు, వీటి శ్రీనివాస్, యంజాల ప్రభాకర్, మోగుదుంపురం కిషోర్, ఎండి దస్తగిరి, పాలకుర్తి సోమశేఖర్, బైరిబాలరాజు పాల్గొన్నారు.

ఇనుగుర్తి : మండలంలోని అయ్యగారిపల్లి చిన్ననాగారంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు పురస్కరించుకొని యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకా



నంద విగ్రహానికి యూత్ అధ్యక్షుడు బొల్లు సంపత్, ఉపాధ్యక్షుడు మార్క సురేష్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి శోభన్ బాబు, ఉపసర్పంచ్ మద్దికుంట్ల వెంకన్న, మామిడి జనార్ధన్, మల్టి నాగేష్, యూత్ సభ్యులు తోట దేవేందర్, బుర్ర శ్రీకాంత్,మద్దికుంట్ల అఖిల్, పోలోజు సుధాకర్, బింగి శరత్ బాబు, మునిగంటి రమేష్, బైరు శ్రీరాములు, శ్రీకాంత్ జగదీష్, బన్నీ, సన్నీ ప్రజలు పాల్గొన్నారు.

నెల్లికుదురు : నేటితరం యువతకు స్ఫూర్తి ప్రదాత, ఆదర్శప్రాయుడు స్వామి వివేకానందుడని ఎన్‌ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ ఆరిగకూటి శ్రీనివాసరెడ్డి అన్నారు. వివేకానంద జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి. శుక్రవారం వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వాలంటీర్లకు రంగోలి పోటీలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కవిరాజ్, ప్రకాష్ బాబు, మహేందర్, బాబు, వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, యాకన్న, సతీష్, సుభాష్, స్పందన అధ్యాపకేతర బృందం లక్ష్మణ్, సైదా, గౌరీ శంకర్, మంగమ్మ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

నర్మెట్ట : మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో వివిధ పార్టీలు మరియు వివిధ సంఘాల ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర





మంలో బీజేపీ మండలాధ్యక్షులు ధరావత్ రాజు నాయక్, బత్తుల నరేందర్, ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షులు కొంపెల్లి అంబేద్కర్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ప్రజ్ఞాపురం శ్రీధర్, బెజ్జ గోవర్ధన్, బాలకృష్ణ కృష్ణ చందర్, కొన్నే రాజు, ప్రభాకర్ జహంగీర్, కరుణాకర్, నాగేష్, ప్రకాష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ : భారతీయ సంస్కృతి సంప్రదాయాలను పునికి పుచ్చుకొని తనదైన శైలిలో పయనిస్తూ మతవిశ్వాసాల కన్నా ఆత్మవిశ్వాసమే మిన్న అని చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానందాన్ని డిపిఆర్ఓ శ్రీనివాస్ అన్నారు.







శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జిల్లా యువజన, క్రీడలశాఖ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవాన్ని డిపిఆర్ఓ శ్రీనివాస్ కళాశాల ప్రిన్సిపాల్ సదానందం స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి అనిల్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని
పాలకుర్తి పంచగుళ్ళ వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

గడప గడపకు శ్రీరామ అక్షితలు వితరణ

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపల్ పట్టణంలోని పలు వీధులలో శుక్రవారం గడప గడప కు శ్రీరామ అక్షితలు వితరణ చేశారు. అయోధ్య సీతారామ చంద్ర మూర్తి అక్షితల వితరణలో భాగంగా శ్రీరామ సేవకులు తొర్రూర్‌లోని ఎస్ టి కాలనీ, దుబ్బతండా, మెయిన్ రోడ్‌లో వివేకానంద సెంటర్ నుండి డివై డర్ చివరి వరకు అక్షితలు అందజేశారు.మంగళ హారతులతో స్వాగతం ఇస్తూ అయోధ్య రామయ్య అక్షితలు భక్తి శ్రద్ధలతో స్వీకరించారు. ఈ కార్యక్రమంలో చలువాది సత్యనారాయణ, గుజరాతి శివకుమార్, దారం కుమార్ స్వామి, సోమయ్య,నాళ్ల కృష్ణమూర్తి, ఇమ్మడి రాంబాబు, పొ ద్దుటూరు రుద్రదేవ్, తూర్పాటి వెంకటేశ్వర్లు, శివకుమార్, పేర్ని రఘుపతి, నాళ్ల అనసూయ, అనిత, పెండం ఉప్పలయ్య, డాక్టర్ రామారావు తదితరు లు పాల్గొన్నారు.

పెద్దవంగర : అయోధ్య రాముడి అక్షింతలను మండలంలోని బొమ్మకల్లు గ్రామంలో శుక్రవారం విశ్వహిందూ పరిషత్ నాయకులు ఇం టింటికీ తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్, ఎంపీటీసీ సభ్యులు బానోత్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ అయోధ్యలో ఈనెల 22వ తేదీన రాములవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నారని, ఆ రోజున ప్రతిఒక్కరూ ఇంటి ముంగిట దీపాలు వెలిగించి అక్షింతలను తలపై జల్లుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు పసులేటి వెంకట్రామ య్య, రంగు శ్రీనివాస్, వార్డు సభ్యులు పొడిశెట్టి సమ్మయ్య, ఎరసాని రాం మూర్తి, నాయకులు గిరగాని రవి, పసులేటి సుధీర్, పొడిశెట్టి సైదులు, గిర గాని శివ, దంతాలపల్లి సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.





మండల సభ నిర్వహించాలని వినతి

నవతెలంగాణ-శాయంపేట



మండల పరిధిలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు వాయిదాపడిన మండల సర్వసభ్య సమావేశాన్ని అతిత్వరలో మరల నిర్వహించాలని ఎంపిటిసిలు శుక్రవారం ఇన్చార్జి ఎంపిడిఓ శ్రీనివాసరెడ్డికి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపిటిసిలు బాసాని చంద్రప్రకాష్, గజ్జి ఐలయ్య, బత్తిని రజని, మేకల శ్రీనివాస్, అజ్మీర ఉమ, మాచర్ల మంగమ్మలు మాట్లాడుతూ ఈనెల 5న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించగా ఎంపిటిసిలు గైర్హాజరు కావడంతో కోరం లేక మండల సభను అధికారులు వాయిదా వేసినట్లు తెలిపారు. మండల పరిధిలోని గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి వాయిదా పడిన మండల సర్వసభ్య సమావేశాన్ని ఈ నెలాఖరులోపు మరల నిర్వహించాలని వారు కోరారు. దీనిపై ఎంపీడీవో సానుకులంగా స్పందించి, మండల సర్వసభ్య సమావేశ తేదీని త్వరలోనే ప్రకటిస్తామని తెలిపినట్లు ఎంపిటిసిలు తెలిపారు.

ఏకశిల డీజీస్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-మట్టెవాడ



ప్రతి రైతుఇంట ధాన్యపు సిరులతో కలకలలాడే సందర్భంగా సంక్రాంతి పండుగను మన సాంప్రదాయాలకు అనుకూలంగా అన్నివర్గాల ప్రజలు జరుపుకుం టామనీ ఏకశిలా విద్యా సంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి, డైరెక్టర్ బెతి కొండల్ రెడ్డి విద్యార్థులకు సంక్రాంతి పర్వదిన విశేషాలను తెలియజేసారు.వరంగల్ శివనగర్ లోని ఏకశిల డిజి స్కూల్ రంగోళి ముగ్గుల పోటీలతో పాటు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, వైస్ ప్రిన్సిపాల్ లవకుమార్, , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

టీఎన్జీవోస్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-సంగెం

టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ ఆధ్వర్యంలో సంగెం తాలూకా యూనిట్ కార్యవర్గ సమావేశం, తాలూకా కమిటీ ఎన్నికలను ఎన్నికల అధికారి పాలకుర్తి సదానందం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సంగెం యూనిట్ లోని వివిధ శాఖలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులందరి సమక్షంలో సంగెం తాలూకా యూనిట్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా సంగెం తాలూకా యూనిట్ అధ్యక్షులుగా ఎ.కిరణ్, కార్యదర్శిగా సతీష్, కోశాధికారిగా శ్రీధర్, ఉపాధ్యక్షులుగా అర్జున్, కిరణ్, సత్యరాజ్, సతీష్, కళ్యాణి, శాలిని, జాయింట్ సెక్రటరీలుగా షుక్రుమియా, సందీప్, ప్రేమ్ సాగర్, సాంబయ్య, స్వరూప, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా రవీందర్, రంజిత్, ఎల్లయ్య, ప్రచార కార్యదర్శిగా శంకర్, కార్యవర్గ సభ్యులుగా రఘు ప్రసాద్, స్వరూప, రత్నవల్లి, కవికుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్, జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, సంయుక్త కార్యదర్శులు చందర్ రావు, మధు, చిరంజీవి యూనిట్ కోశాధికారి నాగేశ్వరరావు, తాలూకా లోని వివిధ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

14 న గోదా రంగనాయకీల కళ్యాణం

నవతెలంగాణ-శాయంపేట

మండల పరిధిలోని శ్రీ శివమార్కండేయ, వెంకటేశ్వర స్వామి ఆలయ సముదాయాలలో భోగి పండుగను పురస్కరించుకొని ఈ నెల 14న గోదారంగనాయకిల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్యప్రకాష్ తెలిపారు.

పతంగులు ఎగురవేసేటప్పుడు జాగ్రత్తలు వహించాలి

నవతెలంగాణ-శాయంపేట

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని చిన్నపిల్లలు పతంగులు ఎగుర వేసేటప్పుడు తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలని ఎన్పీడీసీఎల్ ఏఈ రాజ్కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ తీగలు, సెల్ఫోన్ టవర్లు ఉన్నచోట గాలిపటాలు ఎగరవేయవద్దని సూచించారు. విద్యుత్ తీగలు, స్తంభాలు, చెట్లపై పతంగులు పడితే తీసుకునే ప్రయత్నం చేయకూడదన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలంలో నేడు శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు డిఈ సదానందం ఓ ప్రకటనలో చెప్పారు. నెక్కొండ 132/33 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని నెక్కొండ, పత్తిపాక, రెడ్లవాడ, అలంకానిపేట, నాగారం సబ్ స్టేషన్ లో పునరుద్ధరణ పనులు చేపడుతున్నందున విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నామన్నారు. అన్ని గ్రామాల విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

చెన్నారావుపేట : మండల కేంద్రంలో విద్యుత్ సరఫరలో అంతరాయం ఉంటుందని నర్సంపేట డిఈ శుక్రవారం పేర్కొన్నారు. నెక్కొండ 132/33 కేవీ విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మత్తుల నిమిత్తం శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మం డల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోదారులు గమనించి సహకరించాలని కోరారు.

బేటీ బచావో బేటీ పడావో



నవతెలంగాణ-సుబేదారి

జాతీయ యువజన దినోత్సవంలో భాగంగా బేటీ బచావో బేటీ పఢావో కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వృయోవద్ధుల సంక్షేమ శాఖ అధికారి కె.మధురిమ తెలిపారు. శుక్రవారం జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో విద్యార్థులకు లింగ సమానత్వం పై వక్తృత్వ పోటీని ,కళాశాల గ్రౌండ్ నందున కైట్ పెస్టివల్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమనకు మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ భద్రు నాయక్, డెమో అశోక్ కుమార్, ఆర్ట్స్, సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ బి.ఐలయ్య, వైస్ ప్రిన్సిపాల్ హనుమంతు , కాలేజీ సిబ్బంది, సీనియర్ అసిస్టెంట్-వెంకట్రామ్, ఈవో సింధూరాణి, చిల్డ్రెన్ హెూం సూపరింటెండెంట్ కళ్యాణి, జిల్లా మహిళా సాధికారత కేంద్రం డిస్ట్రిక్ట్ మిషన్ కో-ఆర్డినేటర్-కళ్యాణి, డిసిపిఓ సంతోష్ కుమార్, స్వర్ణలత, లావణ్య, హనుమకొండ జిల్లా ఐసిడిఎస్ సూపర్ వైజర్స్, పోషణ్ అభియాన్ సిబ్బంది, డిడబ్లుఓ సిబ్బంది, హాజరయ్యారు.

విద్యార్థుల ఉన్నతికి తోడ్పడాలి



నవతెలంగాణ-పర్వతగిరి

ఉపాధ్యాయులు విద్యార్థుల ఉన్నతికి తోడ్పడాలని పీఆర్‌టియు జిల్లా ప్రధానకార్యదర్శి అబ్దుల్ గఫార్ అన్నారు. మండలం లోని ఏనుగల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల లో శుక్రవారం పిఆర్టియు మండల శాఖ ఆధ్వర్యంలో పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర్లును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి అబ్దుల్‌గఫార్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల శాఖ అధ్యక్షులు భూక్యరాములు, ప్రధాన కార్యదర్శి ఉగ్గ రమేష్, పిఆర్‌టియు పత్రికా సంపాదక సభ్యులు ఎన్విఆర్ రాజు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మునుగోటి అశోక్ రావు, నరసింహారావు,లింగమూర్తి, కుమారస్వామి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

మార్కెట్ మూడు రోజులు బంద్

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ వ్యవసాయ మార్కెట్‌కు మూడు రోజుల సెలవులు ప్రకటిస్తున్నట్లు మార్కెట్ కార్యదర్శి కష్మీనస్ రావు ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారం వారంతపు సెలవు, భోగి, సోమవారం సంక్రాంతి, మంగళవారం కనుమ సందర్భంగా మూడురోజులు మార్కెట్ కు, శనివారం సీసీఐ పత్తి కొనుగోలు బందు ఉంటుందన్నారు. మార్కెట్, సీసీఐ పత్తి కొనుగోళ్ల తిరిగి 17న బుధవారం నుండి యధావిధిగా కొనుగోళ్ల జరుపబడుతాయన్నారు.

వివేకానంద స్ఫూర్తితో సమసమాజ స్థాపనకు కృషి చేయాలి





నవతెలంగాణ-సుబేదారి

స్వామి వివేకానంద స్ఫూర్తితో సమసమాజ స్థాపనకు ప్రతి ఒక్కరుకృషి చేయాలని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య అన్నారు. సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం వివేకానందుని 161 వ జయంతి కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా వివేకానందుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితములో ధనం కోల్పోతే, కొంతే కోల్పోయినట్లు కానీ వ్యక్తిత్వం కోల్పోతే సర్వస్వం కోల్పోయినట్లేనని మనకు బోధించిన భారతీయ తత్వవేత్త వివేకానందుడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మంద శ్రీనివాస్. డాక్టర్ సురేష్, డాక్టర్ రాజు, శేషు, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్. రాంబాబు, కళాశాల పిఆర్ఓ డాక్టర్ ఆదిరెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకలను శుక్రవారం రంగశాయిపేట నెహ్రూ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పాకాల వెంకటస్వామి, తెలంగాణ ఉద్యమ నాయకుడు, యువజన అవార్డు గ్రహీత కత్తెరపల్లి దామోదర్, జ్యోతిరావు పూలే సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కేడల ప్రసాద్‌లు వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గాదె సుధాకర్, శంకేసి యాదగిరి, సోలా శ్రీనివాస్, వెంకట్, సాగర్, గంగరాజు పాల్గొన్నారు.

స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని క్రీడాకారులు యువకులు సమసమాజ స్థాపనకు పాటుపడాలని వరంగల్ జిల్లా యువ జన, క్రీడల అధికారిని సత్య వాణి అన్నారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా శుక్రవారం కాశిబుగ్గ ఓసిటి వద్ద స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కైలాస్ యాదవ్, నరేష్, సంతోష్, విశ్వజ, శ్రీలత, పావనిలు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : స్వామి వివేకానంద 161వ జయంతి సందర్భంగా మండల పరిధిలో ఐకేపీ ఆశాజ్యోతి మండల సమైక్య ఏపీఎంముక్కెర ఈశ్వర్ ఆధ్వర్యంలో శుక్ర వారం చిత్ర పటానికి పూలమాలవేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ స్మిత, పుప్పాల రజిత, ఓరుగంటి కట్ట య్య, మంజుల, సుజాత, శ్రీలత, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మట్టెవాడ : స్వామి వివేకానంద జన్మదినోత్సవం, జాతీయ యువజన దినోత్సవన్నీ పురస్కరించుకొని శుక్రవారం మట్టెవాడలోని అక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్ విద్యార్థులు హెచ్ఎం దండపంతుల రామ్మూర్తి శర్మ ఆధ్వర్యంలో శోభా యాత్రను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రత్నం సతీష్, ప్రదీప్ రావు, గుండా ప్రకాష్ రావు, గంగు రాధారాణి, జిలానీ, అభినవ్, ప్రసాద్, అన్వారి ,సంధ్యారాణి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గీసుగొండ : యువత స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకొని సన్మార్గంలో నడుస్తూ తమ లక్ష్యాలను చేరుకోవాలని గీసుకొండ ఎస్‌హెచ్ఓ కె.రామకృష్ణ అన్నారు. మండలంలోని పోలీస్ స్టేషన్లో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సుదర్శన్, పవన్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. వరంగల్ మహానర పరిధిలోని 16 వ డివిజన్ ధర్మారం ఎస్ఎస్ డిగ్రీ కళాశాలలో కేయు దూరవిద్ర కేంద్ర కోఆర్డినేటర్ కొక్కొండ శ్రీకాంత్ స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రణయ్, రాజమౌళి తదితరులు ఉన్నారు.

పర్వతగిరి : స్వామి వివేకానంద 161వ జయంతి సందర్భంగా మండలంలోని అన్నారం షరీఫ్ లో శుక్రవారం ప్రభుత్వ పాఠశాలలో వివేకానంద సేవా సమితి అధ్య క్షుడు చేబెల్లి మహేందర్ వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గొల్లపెల్లి సంతోష్ కుమార్, కార్యదర్శి చెలుకలపెల్లి జంపయ్య, సభ్యులు మోటపోతుల సాయిరాం, వడ్లకొండ ప్రశాంత్, ఈరగాని అఖిల్, గాడిపెల్లి అజయ్, గ్రామ పెద్దలు ఎం. బాబు తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రం లోని విజ్డం పాఠశాలలో లయన్స్‌క్లబ్ మండల అధ్యక్షుడు చిదిరాల వేణుగోపాల్‌గుప్తా స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అనుమాండ్ల దేవేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హరిచందనకు వీర్‌గాథ 3.0 జాతీయస్థాయి అవార్డు

నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తి సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థినీ ఆకుతోట హరిచందన వీర్‌గాథ 3.0 జాతీయ స్థాయి ఆల్ ఇండియా లెవల్ అవార్డుకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ ఆకుతోట శాంతారాంకర్ణ తెలిపారు. పాఠశాల ఆవరణలో జరిగిన విద్యార్థిని అభినందన సభలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా 2.43 లక్షల పాఠశాలల నుంచి 1.37 కోట్ల మంది (9వ, 10వ తరగతి) విద్యార్థులు వీర్‌గాథ 3.0 జాతీయ స్థాయి ఆల్ ఇండియా లెవల్ అవార్డు పేయింటింగ్ పోటీలలో పాల్గొన్న హసన్‌పర్తికి చెందిన ఆకుతోట హరిచందన వేసిన పేయింటింగ్ ఎంపికకావడం గర్వకారణమన్నారు. జనవరి 26వ తేదీన ఢిల్లీలో జరిగే రిపబ్లిక్ డే వేడుకలలో కర్తవ్యపథ్ పరేడ్‌లో ప్రత్యేక అతిథులుగా పాల్గొనేందుకు ఎంపికకావడమే కాకుండా కేంద్ర, విద్యా శాఖ, రక్షణ శాఖల మంత్రుల చేతుల మీదుగా రూ.10వేల నగదు బహుమానంతో పాటు సర్టిఫికెట్, మెమోంటో అందుకోనున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం, హనుమకొండ జిల్లా నుంచి ఆకుతోట హరిచందన ఈ అవార్డుకు ఎంపికకావడం పట్ల జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్‌హై, నోడల్ అధికారి శ్రీనివాసస్వామిలకు కరస్పాండెంట్ ఆకుతోట శాంతారాంకర్ణ కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలో జరిగిన విద్యార్థిని అభినందన సభలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధిలో మహిళా శక్తి భాగస్వామ్యం కీలకం

నవతెలంగాణ-హసన్‌పర్తి

సమాజాభివృద్ధిలో మహిళా శక్తి భాగస్వామ్యం కీలకమని భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి అన్నారు. శుక్రవారం కాజీపేట మండలం ఏఆర్‌ఆర్ నగర్‌లో జరిగిన సంక్రాంతి ముగ్గుల పోటీలలో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళా శక్తిలో దాగివున్న సజనాత్మకతను వెలికితీసేవి సంక్రాంతి పండుగ ముగ్గుల పోటీలు అని అన్నారు. మహిళల్లో సహజంగా ప్రతిభ దాగి ఉంటుందని వారికి అవకాశం కల్పించినప్పుడు దానిని వారు నిరూపించుకుంటారన్నారు. ముగ్గుల పోటీలు మతసామరస్యానికి నిదర్శనమన్నారు. మహిళా శక్తిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి, శాంతి సామరస్యతలకు దిక్సూచిగా ముగ్గుల పోటీలు నిలుస్తాయన్నారు. అనంతరం పోటీలలో విజేతలైన మహిళలకు ఆమె బహుమతులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మద్దెల ఎల్లేష్, రాసమల్ల దీన, మాలోత్ శంకర్, కొట్టేపాక వెంకటేష్, బండ్లోజు రాజమణి, వెన్నెల, ప్రతిభ, ఎస్.పద్మ, బి.ఉష, లావణ్య, వనజ, మౌనిక, సన, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

నవతెలంగాణ-హసన్‌పర్తి

వర్ధన్నపేట నియోజవర్గ ఎమ్మెల్యే కేఆర్.నాగరాజును శుక్రవారం మడిపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కలిసిన వారిలో మడిపల్లి సర్పంచ్ చిర్రసుమలతవిజయ్‌కుమార్, మడిపల్లి కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులున్నారు.

లక్ష్మీ నరసింహ స్వామి జాతరకు బందోబస్తు

నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని ఊరుగొండ గ్రామంలో జరిగే లక్ష్మీనరసింహస్వామి జాతర 15 నుండి 17 వరకు నిర్వహించే ఈ జాతరకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పరకాల రూరల్ సిఐ మల్లేష్ తెలిపారు. శుక్రవారం జాతర జరిగే గుట్ట వద్ద ఆలయాన్ని సందర్శించారు .ఈ సందర్భంగా చెక్ పోస్టు బండ్లు తిరిగే ప్రదేశము దుకాణాలు మంచినీటి వసతి ఏర్పాట్లు తదితర అంశాలపై స్థానిక సర్పంచ్ గోగుల సత్యనారాయణ రెడ్డి ఎస్సై కొంక అశోక్ తో కలిసి చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతర వద్ద తమ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులు పోలీసులకు సహకరించాలని కోరారు. జాతర వద్ద మద్యం అమ్మకాలు నిషేధించామని అన్నారు .జాతర సమీపంలో వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. గత జాతరలో రాజకీయ ప్రభ బండ్లు నిషేధించినట్లుగానే ఈ జాతరకు కూడా ప్రభ బండ్లు నిషేధించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోగుల సత్యనారాయణరెడ్డి, ఉప సర్పంచ్ జన్ను విద్యాసాగర్, ముప్పు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి సర్పంచ్ చేయూత

నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రానికి చెందిన జంగిలి సారమ్మ అనారోగ్యంతో మరణించారు. వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి మృతురాలి కుటుంబానికి సర్పంచ్ ఊర రవీందర్‌రావు ఆర్థిక సాయం అందించారు. పరామర్శించిన వారిలో నెవరుగొమ్ముల ప్రభాకర్‌రావు తదితరులు ఉన్నారు.

పర్వతగిరి : మండలం లోని సోమవారం గుంటూరు పల్లి కి చెందిన తాటికాయల వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లావుడియా సరోజన, భాస్కర్ నాయక్, జిల్లా కనకయ్య, పంతులు నాయక్, వాగ్యనాయక్, జన్ను కనకయ్య, వల్లందాసు ఏలియా తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను విడగొడుతున్న బిజేపి

నవతెలంగాణ-వర్ధన్నపేట



భారత దేశంలో ప్రజలను కులమతాల ఆధారంగా విడగొడుతున్న బిజేపి వైఖరిని ఎండ గడుతూ దేశ పౌరులు అందరూ ఒకటే అనే సందేశాన్ని ఇస్తూ,ప్రజలలో ఏకత్వ భావన పెంపొందించడానికి గత సంవత్సరం రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర నిర్వహించి దేశ ప్రజలలో స్ఫూర్తిని నింపారని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య తెలిపారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ జనవరి 14 నుంచి ప్రారంభం కానున్న రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర కు మద్దతు తెలుపారు.

దేశ ప్రజలకు సామాజిక న్యాయం అందించడంలో విఫలం చెందిన బిజేపి సర్కారుకు వ్యతిరేకంగా ప్రారంభమయ్యే భారత్ జోడో న్యాయ్ యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బండారి సతీష్ గౌడ్, గుజ్జ రవీందర్ రెడ్డి, ఎండీ అక్బర్, గజ్జెల సథయ్య, నాంపెల్లీ రవీందర్, తీగల సునీత గౌడ్, వార్డ్‌మెంబర్ మునిగాలా పద్మ కట్రియాల దేవస్థానం చైర్మన్ కట్ట వెంకటయ్య, బండారి వెంకన్న గౌడ్, బాండరి కుమారస్వామి, ముత్యాల దీపక్, తాటి కాయా ల కుమారస్వామి, ఏలికట్టె చిన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

మిర్చి పంటలను పరిశీలించిన ఏవో

నవతెలంగాణ-దామెర

మండలంలోని లాదెళ్ల గ్రామంలో గల మిర్చి తోటలను మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ పరిశీలించడం జరిగినది. రైతు సానబోయిన రవి తోటలో తెగులును గుర్తించి దాని నివారణకు ట్రైకోడెర్మా విరిడి నీ పిచ్చిగారి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి శివలీల' రైతులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా మహిళలు

నవతెలంగాణ-సంగెం

పల్లారుగూడ గ్రామంలో సంక్రాంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు శుక్రవారం నిర్వహించారు. ఈ పోటీలలో 140 మంది మహిళామణులు ఉత్సాహంగా పాల్గొని తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు.గ్రామ మహిళలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో సందడి వాతావరణం నెలకొంది. విజేతలకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చేతుల మీదుగా బహుమతుల ప్రదానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సై భరత్, గ్రామ సర్పంచ్ కక్కెర్ల కుమారస్వామి,విధాత పాఠశాల కరస్పాండెంట్ సింగరపు లక్ష్మణ్ పాల్గొని ముగ్గుల పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కమిటీ కమిటీ సభ్యులను అతిథులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రమేష్,కక్కెర్ల సదానందం,పోడేటి బాబు, రాములు, భరత్, రాజు, కిషన్‌నాయక్, సమ్మయ్య,రజనీకాంత్, కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు. ముగ్గుల పోటీ న్యాయనిర్ణేతలుగా విధాత స్కూల్, శ్రీరత్న స్కూల్ ఉపాధ్యాయినీల బృందం వ్యవహరించారు.

మృతురాలికి కాంగ్రెస్ నాయకుల నివాళి

నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రానికి చెందిన జంగిలి సారమ్మ అనే వృద్ధురాలు అనారోగ్య కారణంతో మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మతురాలి పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కుడ్ల మలహల్ రావు, గ్రామ కమిటీ అధ్యక్షులు తాళ్ల నవీన్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వనపర్తి నవీన్, మండల యూత్ అధ్యక్షులు అప్పం కుమారస్వామి, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దుప్పటి సదానందం, కార్యవర్గ సభ్యులు నేరెల్ల అరుణ్, దుప్పటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

వివేకానందుని ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ-హన్మకొండ



విద్యార్థులు యువకులు వివేకానందుని ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని టిజిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చిర్ర రాజు గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం వివేకానంద జయంతి సందర్భంగా భేటీ బచావో భేటీ పడావో అనే నినాదంతో కార్యక్రమం జరిగింది .ముఖ్య అతిథిగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి హనుమంతు ,టి.జి.ఫ్ రాష్ట్ర అధ్యక్షులు, తెలుగు విభాగం హెచ్.ఓ.డి డా., చిర్ర రాజు గౌడ్ విద్యార్థినీ, విద్యార్థులు, యువకులు స్వామి వివేకానంద గారిని ఆదర్శంగా తీసుకొని వారి స్ఫూర్తితో దేశానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ చిర్రా రాజు గౌడ్, డాక్టర్ శ్రీధర్ లోత్, డాక్టర్ మామిడి శెట్టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

55వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ భీమారంలో ఏఐసిసి కార్యదర్శి ప్రియాంకగాంధీ జన్మదిన సందర్భంగా కేక్‌కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బూర సారంగపాణి గౌడ్ డివిజన్ అధ్యక్షులు సంగాల ప్రేమ్ కుమార్, మార్గరాజ్, బూర శ్రీకాంత్ గౌడ్, ఆకుల కుమార్, పరమేష్, సంగాల చిట్టిబాబు, అరికెలనాగరాజ్, వంశీ, అలం సన్నీ మీసాల విజయ్, బూర శరత్, బొక్క పవన్, జన్ను సదానందం పాల్గొన్నారు.

ఐనవోలు : అఖిల భారత జాతీయ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ నాయకులు రాయపురం సాంబయ్య శుక్రవారం ఐనవోలు శ్రీ మల్లికార్జున దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేష్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, భాస్కర్, కొత్తూరు సునీల్, ఇల్లందు ఎలీషా, ఎండి.రహీంపాషా, రావుల రవి, పల్లకొండ రమేష్, మహిపాల్ రెడ్డి, గిరిక రాజు, యాకర సాంబయ్య, ఇల్లందుల సారయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆరె కుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండల కేంద్రంలో ఆరె కుల సంఘం క్యాలెండర్,శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆరే సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వజ్ర కిషన్ రావు తిరుమలగిరి సర్పంచ్ రంపిసా మనోహర్ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరే సంఘం నేతలు పెరిసే చందర్‌రావు, రామేశ్వరరావు, మండల అధ్యక్షులు గవడి సాంబయ్య, రంపిస ప్రభాకర్, సాంబయ్య, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

లింగగిరి జాతరను సందర్శించిన సీఐ

నవతెలంగాణ-చెన్నారావుపేట

చెన్నారావుపేట మండలం లో శ్రీ చెన్నకేశవ స్వామి మహా జాతర ప్రసిద్ధిగాంచిన లింగగిరి చెన్నకేశవ స్వామి జాతరలో పలు ఏర్పాట్ల కోసం నెక్కొండ సిఐ హాథీరాం, నెక్కొండ ఎస్ఐ జానీ పాషా, స్థానిక సర్పంచ్ మాదారపు భాస్కర్ లు సందర్శించారు. శుక్రవారం చెన్నకేశవ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెన్నకేశవ స్వామి పూజారులు తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉపాధ్యాయులకు సన్మానం



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి ఆయన జయంతిని పురస్కరించుకొని శుక్రవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా వివేకానందుడి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్సై దేవేందర్, విగ్రహదాత లెక్కల జలంధర్ రెడ్డి లక్ష్మీ దంపతులు రిటైర్డ్ ఉపాధ్యాయులు వేముల ప్రతాపరెడ్డి, బలిజే నరసింహారాములు, కర్ణపురం రాజవీరు, వినుకొండ ఉపేంద్రం, గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లు సారంగం, విమలను శాలువా, మెమొంటో తో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై దేవేందర్ మాట్లాడుతూవివేకానందుడి ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ మండల అధ్యక్షుడు గిద్దెమారి సురేష్, చల్లా రాజిరెడ్డి, పాడిశెట్టి గణేష్, మేరగుర్తి కర్ణాకర్, బాసాని విద్యాసాగర్, కానుగుల నాగరాజు, మాజీ సర్పంచ్ వలపదాసు చంద్రమౌళి, శ్రీ మత్స్యగిరి స్వామి చైర్మన్ సామల బిక్షపతి, పాడి సమ్మిరెడ్డి, నవీన్, రాజు, రాజేష్, రవి, రాజేందర్, ప్రవీణ్, స్వరూప, రాకేష్ రెడ్డి పాల్గొన్నారు.